తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 297 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 9 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




# ధరల నియంత్రణలో ప్రభుత్వాల విఫలం!

దేశంలో ఆహారధాన్యాల సేకరణ,వ్యవసాయ విధానంలో మార్పులు రానంత వరకు ..వాటి ధరలు అనూహ్యంగా పెరుగుతూనే ఉంటాయి. తాజాగా దేశంలో బియ్యం ధరలు చుక్కలనంటాయి. కర్నూలు సోనా బియ్యం కిలో 70కి చేరువలో ఉన్నాయి. ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి.

– తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్)

వివరాలు 2లో..




## విదేశాల్లోని విద్యార్థులు, యువతకు
# ప్రభుత్వ ప్రత్యేక హెల్ప్‌లైన్
### తెలంగాణ ప్రజలు ఎక్కడ ఉన్నా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): అమెరికా సహా ఇతర దేశాల్లో చదవుతున్న తెలంగాణ విద్యార్థులు, ఉపాధి పొందుతున్న యువత కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రకటించారు. చికాగోలో హైదరాబాద్ విద్యార్థి సయ్యద్ మజాహిర్పై దాడి, ఒహియోలో శ్రేయాస్రెడ్డి హత్య కలవర పెడుతున్నాయని పేర్కొన్నారు. తమ ఆందోళనను అమెరికాకు తెలపాలని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ను కోరారు. తెలంగాణ ప్రజలు ఈ భూమిపై ఎక్కడ ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈమేరకు సీఎం బుధవారం ట్వీట్ చేశారు. ఉన్నత విద్య కోసం యూఎస్ వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి సయ్యద్ మజాహిర్ అలీపై దాడి జరిగిన విషయం తెలిసిందే. తనపై జరిగిన దాడిని సయ్యద్ వీడియో ద్వారా వెల్లడించాడు. తనకు సాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని, అమెరికాలో ఉన్న

మిగతా 2 లో



# టిఎస్పీఎస్సీ కొత్త చైర్మన్ మహేందర్ రెడ్డిని తొలగించాలి
### న్యాయవాది చేసిన ఆరోపణలపై న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): టీఎస్పీఎస్సీ కొత్త చైర్మన్ గా నియమితులైన మహేందర్ రెడ్డిని తొలగించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఆమె మహేందర్రెడ్డిపై న్యాయవాది చేసిన ఆరోపణలపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో డీజీపీగా ఉన్న మహేందర్రెడ్డిపై గతంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి విమర్శలు గుప్పించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా ఆంధ్రాకు చెందిన వ్యక్తి ఎలా నియమితులయ్యారని ఆమె ఆరా తీశారు. తెలంగాణ యువతకు ఏం న్యాయం చేస్తారని ఆమె ప్రశ్నించారు. రాజకీయాలకు సంబంధించిన వారిని కమిషన్ సభ్యులుగా నియమించబోమని ముఖ్యమంత్రి చెప్పారు. టీడీపీలో

మిగతా 2 లో

## పదేండ్లు పాలన చేసినవారు 2నెలల పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటు
### ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కొండా సురేఖ




2 లో..

## లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్రంగానే బరిలోకి బీజేపీ
### స్పష్టం చేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



2 లో..

## అక్రమ కేసు కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన గండ్ర వెంకటరమణారెడ్డి
### విచారణపై స్టే ఇవ్వాలని హైకోర్టుకు గండ్ర దంపతుల విజ్ఞప్తి



2 లో..



## వివాదాలకు కేరాఫ్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి
### మొన్న కూతిరి వివాదం.. నిన్న దళిత బందు వివాదం.. నేడు మరో వివాదంతో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

.. వివరాలు 2లో

## ఈ నెల 13 వరకు కొనసాగనున్న అసెంబ్లీ సమావేశాలు
### ఈ నెల 10న బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న తెలంగాణ ప్రభుత్వం



.. వివరాలు 2లో



## అసెంబ్లీలో కేసీఆర్ ఛాంబర్‌ను మార్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఛాంబర్ మార్పుపై తీవ్రస్థాయిలో మండిపడుతున్న బీఆర్ఎస్ నేతలు

.. వివరాలు 2లో

# ధరల నియంత్రణలో ప్రభుత్వాల విఫలం !




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): దేశంలో ఆహారధాన్యాల సేకరణ,వ్యవసాయ విధానంలో మార్పులు రానంత వరకు ..వాటి ధరలు అనూహ్యంగా పెరుగుతూనే ఉంటాయి. తాజాగా దేశంలో బియ్యం ధరలు చుక్కలనంటాయి. కర్నూలు సోనా బియ్యం కిలో 70కి చేరువలో ఉన్నాయి. ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఎక్కడా కఠిన చర్యలు కానరావడం లేదు. భారత్ బియ్యం కిలో 29కే అందిస్తామని ప్రకటించినా ధరల్లో మార్పు కానరావడం లేదు. ఇబ్బడిముబ్బడిగా వరిధాన్యం పడుతున్నా..బియ్యం ధరలు ఎందుకు పెరుగుతున్నాయో ఆలోచన చేయడం లేదు. ఒక్క బియ్యం ధరలే కాదు..ఉప్పులూ..పప్పుల ధరలు కూడా విపరీతంగా పెరిగి పోతున్నాయి. ధరల నియంత్రణ తమ పనికాదన్న రీతిలో ప్రభుత్వాలు ఉన్నాయి. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఇదేనా వికసిత భారత్ అని ఆలోచించాలి. అందమైన ప్రకటనలతో ఎంతోకాలం ప్రజలను మోసపుచ్చలేం. వ్యవసాయ, అనుబంధ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, ఆహారధాన్యాల దిగుమతులను పూర్తిగా తగ్గించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. అందుకే ఎంతగా శ్రమించినా రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ప్రజలకు తక్కువ ధరలకు బియ్యం లభ్యం కావడం లేదు. కార్పోరేట్ దిగ్గజాలకు ఇస్తున్న ప్రాధాన్యం మన దేశంలో రైతులకు ఇవ్వకపోవడం కారణంగా వ్యవసాయం అనుకున్న రీతిలో ముందుకు సాగడం లేదు. ఆదానీ, అంబానీలకు మద్దతు ఉన్నంత మాత్రాన దేశం అభివృద్ధి చెందదు. సామాన్య రైతులను ఆధారం చేసుకుని మన విధానాలు మార్చుకోవాలి. దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలు ఎప్పుడూ మోసోపోతూనే ఉన్నారు. ఈ పరిస్థితి మారాల్సి ఉంది. సాగు చట్టాలను రద్దు చేసినా...రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలను పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయలేదు. నిజానికి ఈ రెండు రంగాలను బలోపేతం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాగలదు. అలాగే దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరగాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుంటే తప్ప ఇది సాధ్యం కాదు. గోదాముల్లో పేరుకు పోతున్న ధాన్యం ప్రజలకు అందడం లేదు. దేశంలో నేటికీ పేదప్రజలు ఆకలితో అలమటిస్తున్న దుర్భర పరిస్థితులు దాపురించాయి. వాళ్ళ దగ్గర కొనుగోలుశక్తి లేకపోవడమే దీనికి కారణం. వీరంతా తమ ఆరోగ్య సంరక్షణకి, గృహ వసతికి, బిడ్డల చదువులకు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. అంటే ఈ రంగాలను కూడా పేదలకు చేరువ చేయాల్సిన అవసరం ఉంది. ఆర్థిక వ్యవస్థలో వినిమయాన్ని పెంపొందించడం జరగాలంటే ప్రజా సంక్షేమ రంగాల్లో కేటాయింపులను పెంచాలి. దేశంలో ఎఫ్‌సిఐ వద్ద ఆహార ధాన్యాల నిల్వలు అలాగే పడివున్నాయి. కానీ ప్రజల కొనుగోలుశక్తి లేకపోవడంతో అధిక ధరలు దాడి చేస్తున్నాయి. నిజానికి సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. కాని బడ్జెట్‌లో సంక్షేమ రంగాలకు గతంలో ఉన్న కేటాయింపులకు సైతం కోతలు పెట్టింది. తలసరి వాస్తవ వినిమయంలో పెరుగుదల 5శాతం కన్నా తక్కువగానే ఉంది. ఇది జిడిపి వృద్ధి రేటు కన్నా తక్కువ. ఉపాధి హామీ పథకానికి కేటాయింపుల సంగతి అలావుంచితే దానిని ప్రాధాన్య రంగాలకు వినియోగించివుంటే బాగుండేది. వ్యవసాయరంగానికి అనుసంధానం చేయాలన్న డిమాండ్లను పట్టించుకోవడం లేదు. దేశంలో 81 కోట్లమందికి నెలకు 5 కిలోల చొప్పున ఆహారధాన్యాలను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రభుత్వం చాలా గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. అంటే ఇంకా ప్రజల కొనుగోలు శక్తి పెరగలేదని ఈ పథకం వల్ల అర్థం చేసుకోవచ్చు. విద్య, వైద్యం రంగాలకు కేటాయింపుల్లో నామమాత్రపు పెరుగుదల చూపించారు. కాని పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఫలితంగా ఈ రంగాలు వాస్తవం గా గతం కన్నా తక్కువ కేటాయింపులనే పొందనున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించు కోవడం కాని, మౌలిక వసతులను సంపూర్ణంగా ఉపయోగించుకో గలగడం కాని జరగడం లేదు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం లేదు. పైగా దేశ ఆర్థిక వ్యవస్థ మనుగడ కూడా ప్రమాదంలో పడిపోతుంది. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడనంత కాలం ఆర్థిక వ్యవస్థ చితికిపోతూనే ఉంటుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరగనంత కాలం ఈ పరిస్థితి తప్పదు. అప్పుడు ఈ ఆర్థికవృద్ధి లక్ష్యానికే అర్థం లేకుండా పోతుంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపుల్లో కోత పడిందో, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజాసంక్షేమం విషయంలో వెనకాడతాయి. ఆర్థిక వసరులను ఈ విధంగా కావాలనే కేంద్రం చేతుల్లో మరింత ఎక్కువగా ఉంచుకోవడం ద్వారా ఫెడరల్ వ్యవస్థను కేంద్రం మరింత బలహీనపరుస్తోంది. ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయడం వలన నేరుగా శ్రామిక ప్రజలు లబ్ధి పొందుతారు. ప్రజా సంక్షేమానికి చేసే ఖర్చు ఆర్థిక వ్యవస్థ మీద చేసిన ఖర్చుకి మించి కొన్ని రెట్లు ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుంది. అదే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు చేస్తే ఆ విధమైన ప్రభావం ఉండదు. అంటే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు పెంచడం కన్నా సంక్షేమం మీద ఖర్చు పెంచితే ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఎక్కువ ఉపాధి కల్పన జరుగుతుంది. పెట్టుబడి వ్యయాన్ని పెంచినంత మాత్రాన దేశంలో ఉపాధి కల్పన జరిగిపోతుందని అనుకోరాదు. దేశీయంగా ఆ పెట్టుబడి వ్యయాన్ని వినియోగించగలిగిన పరిస్థితి ఉంటే మనదేశంలో ఉపాధి కల్పన పెరుగుతుంది.

అంతేకాని విదేశీ దిగుమతులకోసం పెట్టుబడి వ్యయాన్ని ఎక్కువ కేటాయిస్తే ఉపాధి అదనంగా పెరిగేది చాలా స్వల్పమే. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేలా కార్యాచరణ జరగాలి. గ్రామాల్లో ఆర్థిక కార్యకాలపాలకు ప్రాధాన్యం పెరగాలి. అలా జరగాలంటే వ్యవసాయం, అనుబంధ రంగాలను ఆదుకోవాలి. అందుకు ప్రోత్సాహకాలు పెరగాలి. దేశీయంగా పండించే పంటలను ప్రోత్సహించి, అందుకు అనుగుణంగా దిగుమతులపై ఆంక్షలు విధించుకోవాల్సిందే.

## టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడి నియామకానికి ప్రకటన విడుదల

### అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

### టీఏజేఎఫ్ రాష్ట్ర కోర్ కమిటీ చీఫ్ దత్తాత్రేయ రాజేందర్




హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆల్ జర్నలిస్టు ఫెడరేషన్ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పడిన విషయం విధితమే. ఈ యొక్క జర్నలిస్టు యూనియన్ కి గత కొంత కాలంగా తనుగుల జితేందర్ రావు రెండవ రాష్ట్ర అధ్యక్షులుగా 2022లో నియామకం జరిగిందని, మరియు ఆ సందర్భంలో వారి సేవలు అభినందనీయమని కొంత కాలం తర్వాత 2023 సంవత్సరంలో గత కొన్ని నెలల నుండి నేటి వరకు వీరు టీఏజేఎఫ్ సంస్థ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారని టీఏజేఎఫ్ రాష్ట్ర కోర్ కమిటీ చీఫ్ గా దత్తాత్రేయ రాజేందర్ గురువారం హైదరాబాద్ ప్రధాన కార్యాలయం వేదికగా ప్రకటన ద్వారా తెలియచేశారు. గత కొద్ది రోజుల క్రితం టిఏజెఎఫ్ సంస్థలో కొనసాగింపుపై అభిప్రాయాన్ని కోరగా వారు సమ్మతిని తెలుపలేకపోయారని తెలియచేస్తూ, సంస్థ నిరంతర కార్యాచరణ మరియు సంస్థ ఆవిర్భావ లక్ష్యాల సాధనకు తెలంగాణ రాష్ట్ర టిఏజెఎఫ్ కోర్ కమిటీ మూడవ రాష్ట్ర అధ్యక్షుడి నియామకం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముఖ్య జర్నలిస్ట్ లీడర్లు టీఏజేఎఫ్ అను జర్నలిస్టు సంస్థకి అధ్యక్ష పదవి కోసం 7036373638 సంప్రదించాలని తెలియజేస్తూ కోరడం జరిగింది.

## మేడిగడ్డ విచారణకు సిట్టింగ్ జడ్జ్ కేటాయింపు రిక్వెస్ట్ తిరస్కరించిన హైకోర్టు

### రిటైర్డ్ జడ్జీతో విచారణ జరిపించే ఆలోచనలో ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు, ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మేడిగడ్డ బ్యారేజీ ఇస్యూ పై జ్యూడిషియల్ పై ఎంక్వయిరీ జరిపించేందుకు సిట్టింగ్ జడ్జిని కేటాయించాలని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. సిట్టింగ్ జడ్జిని కేటాయించాలనే ప్రభుత్వ రిక్వెస్ట్ ను హైకోర్టు తిరస్కరించినట్టు తాజాగా సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జ్యుడిషియల్ ఎంక్వయిరీకి సిట్టింగ్ జడ్జీని ఇవ్వాలని కోరామని, కానీ సిట్టింగ్ జడ్జీని ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ సిట్టింగ్ జడ్జికి బదులు రిటైర్డ్ జడ్జీతో విచారణ జరిపించాలా వద్ద అనేది కేబినెట్ భేటీలో లేదా అసెంబ్లీలో చర్చిస్తామని రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

## వివాదాలకు కేరాఫ్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

జనగామ, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): వివాదాలకు కెరాఫ్ గా మారుతున్న బిఆర్ఎస్ మాజీ జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మొన్న కూతిరి వివాదం.. నిన్న దళిత బందు వివాదం.. నేడు మరో వివాదం. అధికారంలో ఉన్నా లేకపోయినా వివాదాలు మాత్రం ఆ నేతను నీడలా వెంటాడుతున్నాయి. నాడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు స్వంత కూతురితో విమర్శలు ఎదుర్కొన్న నేత ఇప్పుడు తాజాగా మరో వివాదంలో జనంలో చర్చగా మారారు. వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిత్యం వార్తల్లో నిలిచే జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఇప్పుడు మరో వివాదంతో హాట్ టాపిక్ అయ్యాడు. ఇంతకీ వివాదానికి కారణం.. జనగామలోని బతుకమ్మకుంట పార్క్ ముఖద్వారానికి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పేరు పెట్టారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ బతుకమ్మ కుంట పార్క్ విషయంలో చిన్నపాటి యుద్ధమే జరిగింది. ముత్తిరెడ్డి పట్టుబట్టి మరీ ఇక్కడ పార్క్ నిర్మించారు. పార్క్ ఎంట్రెన్స్ లో నిర్మించిన ముఖద్వారానికి అప్పుడున్న అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పేరు పెట్టారు. శిలాఫలకంలో పేరు పెట్టడం సర్వ సాధారణమే కానీ ఏకంగా ముఖ ద్వారంపై బారీ అక్షరాలతో నేమ్ ఏర్పాటు చేశారు. ఆయన ఎమ్మెల్యే గా ఉన్నంత కాలం ఎవరూ విమర్శించ లేదు. కానీ తాజాగా ముత్తిరెడ్డి నేమ్ బోర్డ్ పై విమర్శలు వెల్లువెత్తాయి. ముఖద్వారంపై ఆయన పేరు ఉండడం పట్ల రాజకీయ ప్రత్యర్థుల నుంచి విమర్శలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

ప్రజాధనంతో నిర్మించిన బతుకమ్మకుంట ముఖద్వారానికి మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పేరు ఉండడం ఏంటని ప్రజలు ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే పేరును కొనసాగింపుపై అభ్యంతరాలు రావడంతో మున్సిపల్ అధికారులు స్పందించారు. ముఖద్వారానికి ఏర్పాటుచేసిన మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నేమ్ తొలగించి వివాదానికి తెరదించారు అయితే ఇదంతా రాజకీయ కక్ష సాధింపు చర్యలని ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అభిమానులు ఆరోపిస్తున్నారు. తనపై ఎన్ని నిందలు వచ్చినా సహించి ప్రజల కోసం జనగామకు ఒక మంచి పార్క్ ఉండాలనే సంకల్పంతో ముందుపడి బతుకమ్మకుంట పార్క్ నిర్మించిన ముత్తిరెడ్డి పై విషం చిమ్ముతున్నారని ఆరోపిస్తున్నారు. వరుస వివాదాల కారణంగా గత ఎన్నికల్లో ముత్తిరెడ్డికి బీఆర్ఎస్ అధిష్టానం ఎమ్మెల్యే టిక్కెట్ నిరాకరించింది. ఆయన స్థానంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసి విజయం సాధించారు.

## టిఎస్పీఎస్సీ కొత్త చైర్మన్ మహేందర్ రెడ్డిని తొలగించాలి

**మొదటి పేజీ తరువాయి**

పనిచేసిన రజనీ కుమారిని కమిషన్ సభ్యురాలిగా ఎలా నియమించారని కవిత ప్రశ్నించారు. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌లను ప్రస్తావిస్తూ విద్యుత్ సంస్థల్లో ఆంధ్రా అధికారుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్ బోర్డులో నియమితులైన నలుగురు డైరెక్టర్లలో ముగ్గురు ఆంధ్రాకు చెందినవారేనని ఆమె చెప్పారు. భారీ ఐటీ కంపెనీలు ఉన్న గచ్చిబౌలి ప్రాంతంలో కరెంటు కోతలు ఉండడంతో పాటు ఇండస్ట్రియల్ పార్కుల్లో రోజూ నాలుగు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రైతుల కష్టాలు చెప్పలేని పరిస్థితి నెలకొందని చెప్పారు కవిత. డైరెక్టర్లను నియమించేటప్పుడు తెలంగాణకు చెందిన ఏడుగురు సీనియర్లను ఎందుకు పక్కన పెట్టారని ఆమె ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి విద్యుత్ సంస్థల్లో ముగ్గురు ఆంధ్రా అధికారులను డైరెక్టర్లుగా ఎలా నియమించారని, వాళ్ళు తెలంగాణ ప్రయోజనాలను ఎందుకు కాపాడుతారని ఆమె ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నిందితుడిగా ఉన్న ఓటుకు నోటు కేసులో వాదించిన న్యాయవాదిని తెలంగాణ అదనపు అడ్వకేట్ జనరల్‌గా ముఖ్యమంత్రి ఎలివేట్ చేశారని బీఆర్ఎస్ నేత ఆరోపించారు. సింగరేణి ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. కారుణ్య ప్రాతిపదికన ఉద్యోగాలు పొందిన వారికి 400 నియామక పత్రాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. వాస్తవానికి సింగరేణి కాలరీస్ లో కారుణ్య ప్రాతిపదికన ఉద్యోగాలను తొలగించేందుకు కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టియుసి, తెలుగుదేశం అనుబంధ టిఎన్‌టియుసి అంగీకరించాయి. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఆచరణకు పునరుజ్జీవం పోసి 20 వేల ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి అధికారిక ప్రక్రియలో జరిగిన ఉద్యోగాలను తన పాత్రగా చూపించడానికి ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు. డిసెంబర్‌లోగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 60 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు.

## అసెంబ్లీలో కేసీఆర్ ఛాంబర్ ను మార్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో ప్రధాన ప్రతిపక్ష నేత బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఛాంబర్ ను రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. ఆయనకు చిన్న ఛాంబర్ ను సర్కార్ కేటాయించింది. ముందు కేటాయించిన కార్యాలయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. స్పీకర్ కార్యాలయ అవసరాల కోసం కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కేసీఆర్ ఛాంబర్ మార్పు వ్యవహారంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు స్పీకర్ ను కలిసి ఫిర్యాదు చేసేందుకు వెళ్లారని సమాచారం. కేసీఆర్ కు ప్రస్తుతం కేటాయించిన ఛాంబర్ సరిపోదని, కార్యాలయాని మార్చాలని స్పీకర్ ను కోరనున్నారు.

## విదేశాల్లోని విద్యార్థులు, యువతకు ప్రభుత్వ ప్రత్యేక హెల్ప్‌లైన్

**మొదటి పేజీ తరువాయి**

ఇండియా కాన్సులేట్ను అభ్యర్థించారు. తన భర్తకు సాయం చేయాలంటూ అలీ భార్య ఫాతిమా రిజ్వి జైశంకర్కు బుధవారం లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ (ట్విట్టర్) ద్వారా స్పందించారు. భారత్లో నెదర్లాండ్స్ కింగ్డమ్ రాయబారి మెరిసా గెరార్డ్స్ బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలపై ఈ సందర్భంగా వారు చర్చించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం అభివృద్ధికి అపారమైన అవకాశాలున్నాయనీ, అగ్రికల్చర్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు, మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులో భాగస్వామ్యం తదితర అంశాలు ఈ భేటీలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.

## పదేండ్లు పాలన చేసినవారు 2నెలల పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత టీఎస్పీఎస్సీ పై మాట్లాడ్డం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. పదేండ్లు పాలన చేసిన వాళ్లు రెండు నెలల పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో వాళ్ళు ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. ఆంధ్ర వాళ్ళకు కాంట్రక్టులు ఇచ్చి పెంచి పోషించిందే కేసీఆర్ అని చెప్పారు. మహేందర్ రెడ్డి అవినీతి అధికారి అయితే బీఆర్ఎస్ ప్రభుత్వంలో డీజీపీగా ఎందుకు నియమించారని ప్రశ్నించారు. మహేందర్ రెడ్డి మీలాగా లిక్కర్ స్కామ్, పేపర్ లీక్ చేశారా' అని మంత్రి సురేఖ అన్నారు. సింగరేణిలో ఉద్యోగాలు ఇస్తే తప్పుపడుతున్నారని బీఆర్ఎస్ దళారులు సింగరేణిలో ఉద్యోగాలు పొందారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. తాము ఇస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి నిధులు, ఉద్యోగాలు ఎవరు తన్నుకుపోయారో అందరికి తెలుసని అన్నారు. నిరుద్యోగులకు ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదని మంత్రి సురేఖ అన్నారు. సింగరేణిలో డిప్యూటేషన్, బదిలీలకు లెటర్లు ఇచ్చి ఎంత దండుకున్నారనేది లెక్కలు తీయాలా అని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల కోసమే ఈ డ్రామాలని కవిత మాట్లాడే ముందు వెనకా ముందు చూసుకుని మాట్లాడనాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవదని జోస్యం చెప్పారు. మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తామని కొండా సురేఖ తెలిపారు.

## లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్రంగానే బరిలోకి బీజేపీ

హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగానే బరిలోకి దిగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో ఈసారి 17 లోక్‌సభ సీట్లకు పోటీ చేస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈసారి అసుదు-ద్దీన్ ఓవైసీ ఓడిస్తామనే ధీమా వ్యక్తం చేశారు. ఇక సర్వేలపై మాట్లాడుతూ సర్వేలల వస్తున్న ఫలితాలు నిజం కాదన్నారు. కాంగ్రెస్- బీఆర్ఎస్ దూప్ ఫైట్ చేస్తున్నాయన్నారు. ఇక మేడిగడ్డలో కాంగ్రెస్ నేతలు సెటిల్మెంట్‌చేసుకుంటున్నారని, కాళేశ్వరం అవతకకలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ లేనిపోని రాద్ధాంతం చేస్తోందని, కాళేశ్వరం అవకతవకలపై దృష్టి మళ్లించేందుకు ఈ నాటకమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## అక్రమ కేసు కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన గండ్ర వెంకటరమణారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తమపై పోలీస్‌స్టేషన్‌లో గత నెల 16న నమోదైన కేసును కొట్టివేయాలంటూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, గండ్ర గౌతమ్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అక్రమంగా కేసు పెట్టారని తదుపరి విచారణపై స్టే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి పట్టణంలోని పుల్లూరి రామయ్యపల్లి శివారు చెరువు శిఖంలో అక్రమ నిర్మాణం చేపట్టారని నాగవెల్లి రాజలింగమూర్తి గత నెలలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి, గండ్ర గౌతమ్‌రెడ్డి తదితరులపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా, గండ్ర దాఖలు చేసిన పిటిషన్‌పై నేడు హైకోర్టు విచారణ చేపట్టనుంది.

## ఈ నెల 13 వరకు కొనసాగనున్న అసెంబ్లీ సమావేశాలు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా ఈ నెల 10న తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు సభలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నెల 11న అసెంబ్లీకి సెలవు నిర్ణయించగా 12వ తేదీన బడ్జెట్ పై చర్చ జరగనుంది. అలాగే ఈనెల 13వ తేదీన బడ్జెట్ కు ఆమోదం తెలపనున్నారు. అనంతరం సమావేశాలు ముగియనున్నాయి. అటు శాసన మండలిలో మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# నీటి పొదుపే మేటి పొదుపు

జీవన భద్రతకు నీరు, ఆహారం ఎంతో అవసరం. అయినా దీని గురించి సీరియస్‌గా ఉండడం లేదు. ప్రపంచం మొత్తం మీద వ్యవసాయ దిగుబడిలో 10 శాతం వరకు 600 మిలియన్ రైతులు సమష్టిగా అందిస్తుండగా, భారత దేశ రైతులు మాత్రం భూగర్భ జలాల నీటి మట్టాల వాస్తవ స్థాయి ఏమిటో పట్టించుకోకుండా విచక్షణా రహితంగా వినియోగించడం పరిపాటి అవుతోంది. ఇటీవల కాలంలో ప్రత్యామ్నాయ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతుల దృష్టి మళ్లిందని చెబుతున్నారు. కానీ వాస్తవానికి అదెంతవరకు సాధ్యమో తెలియడం లేదు. ఎందుకంటే 2 హెక్టార్ల కన్నా తక్కువ విస్తీర్ణం కలిగిన సాగు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఈ మార్పు చాలా కష్టమనిపిస్తోంది. మన దేశ వ్యవసాయ రైతు జనాభాలో 85% మంది వీరే ఉన్నారు. చిన్న, మధ్య తరహా వ్యవసాయ రైతుల జీవన విధానంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నా 84% మంది రైతులు తమ భూమిని అమ్ముకోడానికి గానీ, ఇతర సంపాదన మార్గాల వైపు మళ్లడానికి గానీ ఇష్టపడడం లేదు. గ్రామీణ భారతంలో ఇటువంటి రైతులు 85% మంది తమ జీవన విధానం కోసం భూగర్భ జలాలపైనే ఆధారపడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటడం వల్ల వచ్చే ప్రమాదాలపై వీరికి అవగాహన ఉండడం లేదు. పంజాబ్ రాష్ట్రంలో 76%, రాజస్థాన్‌లో 63%, తమిళనాడులో 40% వరకు భూగర్భ జలాలను అత్యధికంగా వాడడం జరుగుతోంది. ఈ వాడకం భూగర్భ జలాల రీఛార్జి అంటే తిరిగి నింపడం కన్నా ఎక్కువయ్యే ప్రమాదం ముంచుకొస్తోంది. 2020లో దేశంలో గృహ అవసరాల కోసం 54,000 బిలియన్ లీటర్ల నీరు అవసరమైనట్టు అంచనా. వ్యవసాయ రంగానికి 14 రెట్లు ఎక్కువ అవసరం అంటే 7,76,000 బిలియన్ లీటర్ల నీరు అవసరం.కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సిఇఇడబ్లు) అంచనా ప్రకారం 2030 నాటికి వ్యవసాయ రంగానికి దేశంలోని జలాల్లో 87% డిమాండ్ ఉంటుందని తేలింది. ఈ కారణంగా మన పరిమిత జలవనరులపై ఒత్తిడి తప్పనిసరి అవుతుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు నీటి కేటాయింపులపై వివాదాలు పోటీ పడుతుంటాయి. ఆహారం, భూమి, నీరు, ఇంధనం రంగాలు కీలకంగా ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. జాగ్రత్తగా ఆలోచించకుండా ఏదో ఒక రంగంపై ఒత్తిడి పెంచితే మిగతా రంగాలపై విపరీత ప్రభావం పడుతుంది. భారత దేశ హరిత విప్లవంలో పంజాబ్, హర్యానాల్లో భూగర్భ జలాల ఆధారిత వ్యవసాయంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి సబ్సిడీలు అమలు చేయడం మనం చూస్తున్నాం. 2019లో వ్యవసాయ రంగానికి రూ. 80,000 కోట్ల నుంచి రూ. 91,000 కోట్ల వరకు విద్యుత్ సబ్సిడీలకు కేటాయించవలసి వచ్చింది. ఎక్కువ సాగు నీరు ఆధారమైన వరి, గోధుమ, చెరకు పంటలకు కనీస మద్దతు ధరల కల్పన లోనూ రాయితీలు తప్పనిసరి అయ్యాయి. అయినా నీటి పారుదల విధానాలు క్రమబద్ధీకరణ కాలేదు. విచక్షణా రహితంగా భూగర్భ జలాల వాడకం జరుగుతోంది. ప్రమాదకరస్థాయిలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. సాగునీటి నిర్వహణలో నిష్క్రియాత్మక విధానం ఫలితంగా 2030 లో 48 ట్రిలియన్ నుంచి 2050లో 138 ట్రిలియన్ రూపాయల వరకు ఖర్చు చేయవలసి వస్తుందని సిఇఇడబ్లు అంచనా వేసింది. రానున్న దశాబ్దాల్లో దేశంలో నీటి భద్రతను అభివృద్ధి చేయడానికి తద్వారా ఆహార వ్యవస్థలను బలోపేతం చేయడానికి మూడు దశలను సిఫార్సు చేశారు. మొదట ప్రభుత్వాలు ముఖ్యంగా రాష్ట్రాలు వ్యవసాయ నీటి పారుదల వ్యవస్థను, నీటి వినియోగ పద్ధతులను, అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. కచ్చితమైన వ్యవసాయం, సూక్ష్మబిందుసేద్యం, నీరు ఆవిరైపోకుండా ఆకులతో కప్పి ఉంచడం, నీటి వాడకంపై ఆడిటింగ్, ఘనపరిమాణ విలువ కట్టడం, తదితర సాంకేతిక విధానాలు అనుసరించాలని సూచించారు. ఇలాంటి విధానాల ద్వారా 20 నుంచి 47 శాతం వరకు సాగునీరు పొదుపు అవుతుందని సూచించారు. భారత దేశం ఇప్పటికే ఇలాంటి సమర్థవంతమైన నీటి పారుదల విధానాలను రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన ద్వారా 'ప్రతినీటి చుక్కకు ఎక్కువ పంట' అనే పథకం అమలు చేస్తోంది. ఈ సూక్ష్మ నీటిపారుదల విధానంలో 2022లో 7.2 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూమిని తీసుకొచ్చింది. నూతన ఆవిష్కరణలు, పెట్టుబడులను వేగవంతం చేయడం ద్వారా సుస్థిరమైన వాతావరణాన్ని తట్టుకునే వ్యవసాయాన్ని, ఆహార వ్యవస్థలను రూపొందించాలని గత ఏడాది జి20 దేశాల సదస్సు సంకల్పించింది. వ్యవసాయంలో పెట్టుబడులు, ఆవిష్కరణలు, రాయితీలతో నీటి పారుదలను, నీటి యాజమాన్యాన్ని అభివృద్ధి చేయడం ఎంతో కీలకం. రెండవది ఆహారం, భూమి, నీరు, విద్యుత్, విధానాలను అంతర్గతంగా అన్ని దశల్లోనూ ఏకీకృతం చేయడం అవసరం.వీటి రూపకల్పన, అమలు, పర్యవేక్షణల ప్రభావం మూల్యాంకనం చేయాలి. జలశక్తి, వ్యవసాయం, వ్యవసాయదారులసంక్షేమం, పునరుత్పాదక ఇంధనం, పెట్రోలియం, సహజవాయువు, విద్యుత్ తదితర సంబంధిత మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న పథకాలు, విధానాల ప్రణాళిక ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వంలో ఉన్న ఒక స్వతంత్ర వ్యవస్థ మార్గనిర్దేశం చేయగలదు.జాతీయ స్థాయిలో దీని అవసరం చాలా కీలకమైనప్పుడు ఇప్పటికే ఉన్న యంత్రాంగాల సామర్థ్యం ఆధారంగా రాష్ట్రాలు కూడా తమ అవసరాలను అంచనా వేయగలుగుతాయి. ఉదాహరణకు ఒడిశా ప్రభుత్వం ప్లానింగ్ అండ్ కన్వెర్జెన్స్ డిపార్టుమెంట్ పేరున ఒక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇది ఆయా శాఖల పథకాల ప్రయత్నాలను, విధానాలను వాటి సమగ్రత, సమర్థత కోసం సమన్వయం చేస్తుంది. 2018లో నీతి ఆయోగ్ అభివృద్ధి చేసిన కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (మిశ్రమ నీటి నిర్వహణ సూచిక) నీటి రంగంలోనే కాకుండా ఆహారం, ఇంధనం వంటి అనుసంధాన రంగాల పురోగతిని పరిగణిస్తుంది. ఆహార ఉత్పత్తి, భూమి, నీరు, విద్యుత్ వంటి క్లిష్టమైన మౌలిక అవసరాల పరస్పర చర్యలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా వాటిని పరిరక్షిస్తుంది. వ్యవసాయ సుస్థిరతకు, ఆహార భద్రతకు ఇవి చాలా అవసరం. మూడో అంశం క్లిష్టమైన భూగర్భజల వనరులను సుస్థిరం చేయడానికి సామాజిక నిర్వహణను మరింత పెంచడం తప్పనిసరి. వాతావరణ మార్పులు నీటి దుర్లభ్యతను అసమానంగా పెంచుతాయి. కాబట్టి నీటి వినియోగం నుంచి నీటి పరిరక్షణకు ఆలోచనా విధానంలో మార్పు కీలకం అవుతుంది. ఇది దేశంలో భూగర్భ జలాలు దోపిడీ కాకుండా సురక్షితంగా ఉంచుకునేలా చేయడమే కాక, 62% వ్యవసాయ సాగు నీటి పారుదలను కొనసాగేలా చేస్తుంది.

# అంగరంగా వైభవంగా పెబ్బేరు శ్రీశ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలు

## – జాతర కోసం భారీ ఏర్పాట్లు



పెబ్బేరు, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): కోరిన కోరికలు తీర్చే దైవంగా భక్తుల కొంగు బంగారంగా కొలిచే శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలు శుక్రవారం నుండి పెబ్బేరు మండల కేంద్రంలో ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా మాఘశుద్ధ పాడ్యమి రోజు చౌడేశ్వరి ఉత్సవాలను జరుపుకోవడం ఇక్కడి ఆనవాయితీ. అమావాస్య రోజు శ్రీ వేణుగోపాలస్వామి ఊరేగింపు కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. నేటి నుంచి నాలుగు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి. యాదవుల ఇలవేల్పుగా జరుపుకునే ఈ ఉత్సవాలను ప్రత్యేకంగా ఘనంగా నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో అతి పెద్ద జాతర జరుగుతుంది. జాతర కోసం సుభాష్ చౌరస్తా నుండి అమ్మవారి గుడి వరకు రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఇరువైపులా నేతి మిఠాయి దుకాణాలు, చిన్న పిల్లల ఆటవస్తుల దుకాణాలు ఏర్పాటు చేశారు. గాజుల దుకాణాలు మహిళల అలంకరణ కోసం అవసరమయ్యే దుకాణాలు చూడ ముచ్చటగా ఆడపడుచులకు కనువిందు చేసి ఆకర్షించే విధంగా వెలుస్తాయి. వీటితోపాటు పిల్లలు పెద్దలు ఆనందించే విధంగా ఎగ్జిబిషన్ వంటి వినోద స్టాల్స్ ఏర్పాట్లు చేశారు. స్థానికులు ఇతర మండలాల వారే కాక హైదరాబాద్ తదితర దూర ప్రాంతాల వారు కూడా ఇక్కడికి శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవిని చూసి దర్శించుకోవడం కోసం వస్తారు. చౌడేశ్వరి ఉత్సవాల సందర్భంగా ఇక్కడ క్రీడాకారులకు క్రికెట్, కబడ్డీ వివిధ ఆట పోటీలను నిర్వహిస్తారు. జాతర జరిగే నాలుగు రోజుల పాటు మండల కేంద్రంలో పండగ వాతావరణం కలిగి ఉంటుంది.

### చౌడేశ్వరి అమ్మవారి చరిత్ర

శివుని వరమున సత్ రాత్రి అనే అడవిలో చౌడేశ్వరి దేవి జన్మించగా కొన్నాళ్లపాటు అడవిలోనే గడిపింది. ఆ తర్వాత గుడిబండ రాశాల వచ్చిందని కొన్నాళ్లు అక్కడే గడిపి తర్వాత కర్నూలు జిల్లా నందవరం వెళ్లి అక్కడ నుండి తిరిగి గుడిబండ రసాలకు వచ్చి కొలువుదిరిందని అక్కడి నుండి పెబ్బేరుకు వచ్చిందని ఆనాటి పూర్వీకుల ప్రచారంలో ఉంది. పెబ్బేర్ యాదవులు గుడిబండ రాసాలకు గొర్రెల మేపడానికి వెళ్లారని అక్కడ శిథిలావస్థలో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని యాదవుల చూపుతో అమ్మవారు నేను మీ వెంట వస్తానని ఓ బాలిక అవతారంలో వచ్చి అన్నట్లు పెబ్బేరు యాదవులు ఆ దేవతను పల్లకిలో తేవడానికి బయల్దేరు. బయలుదేరే సమయానికి స్థానిక ప్రజలు వారిని వెంబడించారని నీరు లేని వాగు దాటినా తర్వాత వాగు నీడ నీరు ప్రవహించడంతో స్థానికులు అవతలి వైపుకు వెళ్లలేక పోవడంతో పెబ్బేరు యాదవులు చౌడేశ్వరి దేవిని పెబ్బేరుకు తీసుకువచ్చి ప్రతిష్ఠిస్తారు. నాటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఏటా అమ్మవారికి అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

### అమ్మవారి ఉత్సవ కార్యక్రమాలు

శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి జాతర శుక్రవారం జరిగే శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి పల్లకి సేవ పుర వీధుల గుండా ఊరేగింపుతో ప్రారంభం అవుతాయి. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవులుచే శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని గంగా స్నానం కొరకు బీచుపల్లి కృష్ణానదికి బయలుదేరుతుంది. శనివారం రాత్రి 11 గంటల 30 నిమిషాల నుండి తెల్లవారుజామున వరకు యాదవులు అమ్మవారిని పల్లకి సేవ చేస్తూ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు చేసి గంగా స్నానానికి వెళ్తారు. తిరిగి రాత్రికి అమ్మవారు గుడికి చేరుకుంటారు. తదనంతరం యాదవుల కుటుంబాల మహిళలు బోనాలు సిద్ధం చేసుకుని గుడికి చేరుకుంటారు. అనంతరం అమ్మవారి సేవకులైన తోట వీర క్షత్రియులు ఏర్పాటు చేసిన జ్యోతులచే కురువ యాదవ డోలు, మంగళ వాయిద్యాలచే అమ్మవారిని గర్భగుడి నుండి శ్రీ చిన్న చౌడేశ్వరి ఉత్సవ గుడి వరకు మహిళాల బోనాలు, తొగుట వీర క్షేత్రియులచే జ్యోతుల నృత్యాలతో కిట కిట లాడే భక్తుల ఊరేగింపుగా ఆదివారం ఉదయం 8 గంటలకు ఉత్సవ గుడి దగ్గరకు చేరుకుంటారు. ఆదివారం నుంచి సోమవారం రాత్రి వరకు భక్తుల దర్శనం కోసం ఉంచుతారు. సోమవారం భక్తుల అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. ఆ రాత్రి అఖండ భజనలు నిర్వహిస్తారు. మంగళవారం భక్తుల దర్శన అనంతరం రాత్రి అమ్మవారి గర్భగుడికి వెళుతుంది. ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని శుభాష్ చౌరస్తా నుండి అమ్మవారి ఆలయం వరకు,ప్రధాన దారులను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఉత్సవాలు జరిగే రాత్రుల్లో భక్తుల వినోదం కోసం నాటకాలు, బాలబాలికలచే రికార్డింగ్ డ్యాన్స్ లు,చెక్క భజనలు, అడుగుల భజనలు, భజన పోటీలు నిర్వహించారు. ఇంటికి వచ్చిన ఆడపిల్లలకు కొత్తబట్టలు పెట్టి వారిని సంస్కృతి సంప్రదాయాలు పాటించి వాళ్ళ ఊర్లకు సాగనంపుతారు. ఈ విధంగా ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి ని భక్తులు సంస్కృతి సంప్రదాయంగా భక్తి శ్రద్ధలతో కొలుస్తారు.



# శివాలయంకు లక్షరూపాయల స్టీల్ అందజేత

## – ఎడ్ల మహేందర్ రెడ్డి

రామన్నపేట, ఫిబ్రవరి,08(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం, సర్నేనిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని సాగుబాయిగూడెం శివాలయం నూతన మండపానికి ఫిబ్రవరి 8వ తేదీన జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతులు లక్ష రూపాయల విలువైన స్టీలును కొనుగోలు చేసి అందజేశారు. ఈ సందర్భంగా సాగుబాయిగూడెం గ్రామ ప్రజలు ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

# పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ



రాజాపేట, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, రఘునాథపురం ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయూ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి భాస్కర్ ఆధ్వర్యంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయుల బృందం పిఆర్టియు తెలంగాణ నాయకులు పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి.నాగలక్ష్మి మండల నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి, వెంకన్న, సంపత్, బాల భవాని, అరుణకుమారి, శ్రీనివాసాచారి, నవీన్, చామంతి, తదితరులు ఉన్నారు.

# తుమ్మ గోపికి ఆత్మీయ సత్కారం



## – చాతల్ల సదానందం

హసన్ పర్తి, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా, హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న శ్రీ తుమ్మ గోపి ఇన్స్పెక్టర్ గత ఆరు నెలలుగా విధులు నిర్వహించి బదిలీ పై మట్వాడ కు వెళ్ళిన సందర్భముగా గోపీ కి స్వీట్ తినిపించి శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జోరుక పూల మాజీ సర్పంచ్ పెంబర్తి, బలగాని రవీందర్ మాజీ వార్డు సభ్యులు, చాతల్ల సదానందం స్వేరో, రాష్ట్ర కన్వీనర్ స్వేరోస్ నెట్ వర్క్, తదితరులు పాల్గొన్నారు. ఇక్కడికి ఇన్స్పెక్టర్ గా జె.సురేష్ బదిలీపై రానున్నారు.

# వరంగల్ పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

## – టిపిసిసి సోషల్ మీడియా స్టేట్ కో–ఆర్డినేటర్ పట్టెం నవీన్



హనుమకొండ, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): రాబోయే వరంగల్ పార్లమెంట్ కు ఎన్నికలకు సిద్ధం కావాలని టిపిసిసి సోషల్ మీడియా స్టేట్ కో–ఆర్డినేటర్ పట్టెం నవీన్ తెలిపారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు & హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి & హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికలపై సోషల్ మీడియా వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ జిల్లా కో–ఆర్డినేటర్స్, అసెంబ్లీ కో–ఆర్డినేటర్స్, మండల కో–ఆర్డి నేటర్స్, డివిజన్ కో–ఆర్డినేటర్స్ తో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి సోషల్ మీడియా స్టేట్ కో–ఆర్డి నేటర్ పట్టెం నవీన్ మాట్లాడుతూ 2023 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఎలాగయితే మనం ఎమ్మెల్యేలను గెలిపించుకున్నామో, అలాగే రాబోయే ఎంపి ఎన్నికల్లో కూడా సోషల్ మీడియా టీం కష్టపడి మనం ఎంపి లను గెలిపించుకోవాలని అన్నారు. స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారే ఒప్పుకున్నరు. ఈ ఎన్నికల్లో సోషల్ మీడియా పాత ఎంతో ఉందని అన్నారు. డివిజన్ లో సోషల్ మీడియా డివిజన్ కమిటీలు మరియు బూత్ కమిటీ ఏర్పాటు చేయాలి. ప్రజలను చైతన్యవంతులు చేయాలంటే సోషల్ మీడియా ప్లాట్ ఫాం చాల కీలకమైంది. అందుకే మనం బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి వచ్చాక ఏం చేసారు ప్రజలకు వివరించాలని, ఇచ్చిన హామీలు విస్మరించి ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీ లు మరొకసారి మీ ముందుకు వస్తారు. కాబట్టి మీరు వారిని ఎదుర్కొని ఎక్కడికక్కడ సోషల్ మీడియాలో నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన సతీష్, పుట్ట తిరుపతి, సాంబ రాజు, జీవన్ రెడ్డి, దొంతుల రాజేష్, గడ్డల శివ ప్రసాద్, గణేష్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# యాచారం మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శంకర్ కుమార్




యాచారం, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, సర్కిల్ ఇన్స్పెక్టర్ గా గురువారం రోజు శంకర్ కుమార్ పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో సీఐగా పనిచేసిన సైదయ్య అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శేఖర్ రెడ్డి ని మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వడ్డే కృష్ణ, నాయకులు పోతురాజు రాములు, మహేందర్ నాయుడు, తిరుపతి రెడ్డి, సాయిబాబా గొల్ల శ్రీనివాసులు, తోకల రవి, వడ్డే బాలస్వామి, కృష్ణయ్య, శేషన్న, శ్రీనివాసులు, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎర్రగోళ్ల భరత్ వీర్

**- నియామక పత్రాన్ని అందజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



వరంగల్, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): ధర్మారంలోని బిజెపి వరంగల్ జిల్లా కార్యాలయంలో వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఎర్రగోల్ల భరత్ వీర్ ని నేడు బిజెపి వరంగల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడిగా నియమించారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి యువత పెద్ద ఎత్తున బిజెపి పార్టీలోకి వస్తున్నారని జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. వరంగల్లోని యువతి యువకులకు బిజెపిలో సముచిత స్థానం కల్పిస్తాము. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ ప్రతి బూత్ లో ప్రతి మండలంలో బలపడుతుంది. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపుకై యువత కీలక భూమిక పోషించాలి. పార్టీని కిందిస్తాయి నుండి బలోపేతం చేస్తాం.

జాతీయ బావాలు, దేశభక్తి కలిగిన యువత బీజేపీలోకి రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ జిల్లాలో పార్టీని మొదటి స్థానంలో ఉంచడామే లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. అనంతరం ఎర్రగొల్ల భరత్ వీర్ మాట్లాడుతూ బీజేవైఎం అధ్యక్షుడిగా నియమించడం మంచి అవకాశంగా బావిస్తున్న చిన్నప్పటి నుండి జాతీయ భావాలతో అర్ఎస్ఎస్, ఎబివిపి లో పని చేయడం నాకు కలిసి వచ్చే అంశంగా బావిస్తున్న. గత బిఆరెస్ పాలనలో విద్యార్థులకు, యువతకు తీరని అన్యాయం జరిగిందనీ, అప్పటి ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేశాను. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కన్వాయిని అడ్డుకున్న అనుభవం వుంది. దేశం కోసం ధర్మం కోసం ఎంత వరకైనా వెళ్లి పని చేయడానికి సిద్ధం జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ నాయకత్వంలో జిల్లాలోని యువతను పార్టీలోకి తీసుకొని వస్తాను. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుతిరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలో అమలు చేయాలని లేని పక్షంలో ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం అన్నారు. వచ్చే పార్లమెంట్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగిరేలా పని చేస్తాం అని భరత్ వీర్ అన్నారు.

# వడ్డెర వృత్తిదారులకు క్వారీలపై గుట్టలపై పూర్తి హక్కులు కల్పించాలి

**- వడ్డెర వృత్తిదారుల కు లోన్ల్ ఇవ్వాలి**

**- వడ్డెర వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 08 (తీన్మార్ న్యూస్): వడ్డెర వృత్తిదారులకు క్వారీలపై,గుట్టలపై పూర్తి హక్కులు కల్పించాలని వడ్డెర వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ ప్రభుత్వాని డిమాండ్ చేసారు. ఇబ్రహీంపట్నం మండలం, కర్ణంగూడ గ్రామంలో బుధవారం రోజు సాయంత్రం జరిగిన వడ్డెర వృత్తిదారుల సంఘం సభ్యత్వం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా పల్లపు విఘ్నేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గుట్టలు మొత్తం ప్రవేట్ వ్యక్తుల చేతుల్లోకి వేల్లి వడ్డెర వృత్తిదారుల బతుకులు రోడ్డు మీద పడ్డాయని అన్నారు. వడ్డెర వృత్తిదారులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, వెనుకబడ్డారని అన్నారు. వడ్డెర వృత్తిదారులు రాయి పని చేస్తున్న సమయంలో కాళ్ళు, చేతులు విరిగి వికలాంగులుగా మారుతున్నారని అన్నారు. సమాజ అభివృద్ధి నిర్మాణం లో తమ శ్రమ దాగి ఉందని అన్నారు. ముఖ్యంగా వడ్డెర వృత్తి దారులు ప్రాజెక్టులు, భవన నిర్మాణ రంగంలో వడ్డెర వృత్తిదారుల పాత్ర చాలా ఉందని అన్నారు. కాల్లు, చేతులు విరిగితే 10లక్షలు, పని ప్రదేశంలో చనిపోతే 20 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన వడ్డెర వృత్తిదారుల కు 4000 ఫించన్లు ఇవ్వాలని కోరారు. వడ్డెర వృత్తిదారులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్లో 3 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు దేరంగుల శేఖర్, దేరంగుల అర్జున్, దేరంగుల హరీష్, దేరంగుల పెద్ద రవి, దేరంగుల పెద్ద యాదయ్య, దేరంగుల చిన్న శ్రీనివాస్, దేరంగుల భీమయ్య, దేరంగుల చిన్న రవి, దేరంగుల రాజశేఖర్, దేరంగుల భాస్కర్, దేరంగుల యాదయ్య, దేరంగుల వినోద్ కుమార్, దేరంగుల రాజు, దేరంగుల బిక్షపతి, దేరంగుల చిన్న కృష్ణయ్య, దేరంగుల మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు**

**- విద్యుత్ సిబ్బందికి ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలు అందజేయండి**

**- నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు**

**- కూనూరు సాయి కుమార్ గౌడ్**



నకిరేకల్ ప్రతినిధి, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్):కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడం జరుగుతుందని, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కునూరు సాయి కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను సేకరిస్తారని తెలిపారు.

# యాట కుమారస్వామి ప్రథమ వర్ధంతి సభ

**- పలువురు ముఖ్య వ్యక్తులు హాజరు**

**- పావురాల బిక్షపతి**



ములుగు, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా పరిధిలోని ములుగు మండలం, రాయని గూడెం గ్రామంలో విప్లవ భావాలు కలిగినటివంటి యాట కుమారస్వామి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించగా ఈ సభకు ముఖ్య అతిదులుగా పావురాల బిక్షపతి, హాజరై నివాళులు హర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్న నాటి నుండి విప్లవ ఉద్యమాల వైపుగా అడుగులు వేస్తూ పేద బడుగు బలహీన వర్గాల కోసం తన రక్తన్ని చెమటగా మార్చి వీరోచితంగా పోరాడినటువంటి మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి మాట్లాడుతూ యాట కుమారస్వామి మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలని మనం ముందుకు తీసుకెళ్లాలని మాట్లాడారు. అనంతరం పలువురు యాట కుమారస్వామి చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి రేల విజయ్ తో పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని యాట కుమారస్వామికి నివాళులర్పించారు.

# ఇసుక డంపులపై ఉక్కుపాదం...



**- కొత్తూరు వద్ద 60 ఇసుక డంపులు సీజ్**



పెబ్బేరు, పిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో అదికారులు బిజీగా ఉండటంతో ఇదే అదనుగా భావించిన పెబ్బేరు మండలం, రాంపురం ఇసు కాసురులు రెచ్చిపోతున్నారు. ఉదయమంతా కృష్ణానది నుంచి ఇసుకను తోడి రాంపూర్ శివారులోని కొత్తూరు వద్ద నిల్వ చేయటం, అర్ధరాత్రి సమయంలో టిప్పర్లు, ట్రాక్టర్లలో వివిధ ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెబ్బేరు మండలంలోని రాంపూర్, శాఖాపూర్ ప్రభుత్వ ఇసుక రీచ్లే కాకుండా కొందరు ఇసుక బకాసురులు కొత్తూర్ వద్ద అక్రమంగా నిల్వ చేసిన దాదాపు 3200 ట్రాక్టర్ల 60 ఇసుక డంపులను రెవెన్యూ, మైనింగ్ అధికారులు గురువారం సీజ్ చేశారు. అక్రమ డంపులపై సమాచారం తెలుసుకున్న శాఖాపూర్ వై గ్రామస్థులు బుధవారం కొత్తూరుకు వెళ్లి అక్రమంగా నిల్వ చేస్తున్న డంపులను, జేసీబీలను అడ్డుకున్నారు. 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పెబ్బేరు పోలీసులు రంగ ప్రవేశం చేసి అక్కడ కార్యకలాపాలను బంద్ చేయించారు. అనంతరం శాఖాపూర్ గ్రామస్థులు పెబ్బేర్ తహశీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. దీంతో ఈ విషయం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఆర్డీవో ఆదేశాలు ఇవ్వడంతో జిల్లా మైనింగ్ అధికారులు, రెవెన్యూ, కలెక్టరేట్ కు చెందిన స్పెషల్ టీం, పోలీసులు గురువారం మధ్యాహ్నం అక్రమంగా నిల్వ చేసిన డంపుల వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. మొత్తం 60 డంపులను సీజ్ చేసినట్లు తహశీల్దార్ లక్ష్మీ తెలిపారు. కార్యక్రమంలో మైనింగ్ అదికారులు, ఆర్ఐ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లు, ఉద్యోగులు కలిసి ,ఐక్య ఉద్యమాలు చేయాలి

**- టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి**

**- పాలకుల నూతన ఆర్థిక విధానాల వల్ల హక్కులకు భంగం**

**- సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): ఐక్యత ,పోరాటం, సామాజిక భాద్యత లతో టాప్రా పనిచేస్తుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వెటర్నరీ భవన్ లో జరిగిన టాప్రా జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అరవై సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ సౌకర్యం ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రపంచ వ్యాప్తంగా పెన్షన్ సౌకర్యం తొలగించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్రమోడీ హటావో నినాదం బలపడుతుందని, దానిని అమలు చేసేందుకు మనమంతా కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం సర్వీసుల్లో ఉన్నవారు, పెన్షనర్లు కలిసి కట్టుగా ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి మాట్లాడుతూ పాలకులు అవలంభిస్తున్న నూతన ఆర్థిక విధానాల వల్ల రిటైర్డ్ పర్సన్స్ ల హక్కులకు భంగం కలుగుతుందని ఆయన అన్నారు. రూపాయి విలువ తగ్గించడంతో ప్రజలందరూ సంక్షోభం లో పడిపోయరని, స్వాతంత్రం వచ్చిన నాటికి, నేటికి పేదరికం పెరిగిపోయిందని ఆయన అన్నారు. కానీ బడా పారిశ్రామికవేత్తలైన ఆదాని, అంబానీల ఆస్తులు మాత్రం అనేక రెట్లు పెరిగాయని ఆయన అన్నారు. టాప్రా జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఎల్.అరుణ మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో మార్చి 8 న జరిగే “మహిళా దినోత్సవం” ను ఘనంగా జరుపాలని కోరారు. ఈ సమావేశంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు గత ఏడాది నివేదికను సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు అంజయ్య, ఉపాధ్యక్షులు మాటూరి బాలేశ్వర్, నాయకులు ఎస్కే లతీఫ్, శకుంతల, బుగ్గయ్య, మదిర మల్లేశం, పోలి శంకర్ రెడ్డి, జగన్, మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర కార్యాలయం నిర్మాణానికి జిల్లా కమిటీ పక్షాన ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి అందజేశారు.




# బిజేపి ప్రభుత్వం ఫెడరల్ విలువలను దెబ్బతీస్తోంది

**- రాష్ట్రాలను నిర్వీర్యం చేస్తోంది.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, 08(తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ విలువలను ఖూనీ చేస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, బిజెపి యేతర రాష్ట్రాలను నిర్వీర్యం చేసే విధానాలను నిరసిస్తూ స్థానిక మంచికంటి భవన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఢిల్లీలో కేరళ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా ప్రదర్శన నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని బిజెపి యేతర రాష్ట్రాల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తోందని, రాష్ట్రాల హక్కులను లాగేసుకొని స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తోందని, రాష్ట్రాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగ విలువలను ఖూనీ చేస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, రాష్ట్రాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కేరళ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా ఇవ్వట్లేదని, గవర్నర్ ను ప్రయోగించి రాష్ట్ర పరిపాలన వ్యవస్థను దెబ్బతీస్తున్నారని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా, కేంద్ర ప్రభుత్వం అనేక రంగాలలో రాష్ట్రాల అధికారాలు, విధులను అతిక్రమించే చట్టాలను రూపొందిస్తోందనీ, రాష్ట్ర శాంతిభద్రతలపై కూడా చట్టాలు చేస్తున్నారని అన్నారు. తమని ఎన్నికల్లో స్వాగతించని కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపుల్లో, అనేక అంశాల్లో తీవ్ర పక్షపాతం చూపుతోందని, తీరని అన్యాయం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేష్, లిక్కి బాలరాజు, సిహెచ్ బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, పార్టీ కొత్తగూడెం పట్టణ నాయకులు జునుమాల నగేష్, ప్రజాసంఘాల నాయకులు డి.వీరన్న, వీరభద్రం, లక్ష్మీ, గండమళ్ళ భాస్కర్, అభిమన్యు, నాగకృష్ణ, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

రాజాపేట, ఫిబ్రవరి 08(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలోని నెమిలో ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య సంస్థ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎనీమియా ముక్తభారత్ ప్రోగ్రాం కింద వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ ఎంత శాతం ఉందో ఈ పరీక్షలో తెలిపారు. మొత్తము 38 మంది విద్యార్థులకు గాను నార్మల్గా 18 మైల్డ్ అనీమియా ఏడుగురు మోడ్రేట్ అనీమియా కింద 11 మందిని గుర్తించారు. సివియర్ జీరో ఉండటం వల్ల పట్ల వైద్య సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు. గుర్తించిన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టరు కవిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ప్రశాంత్ ఫార్మసిస్ట్ సంగీత, ఏఎన్ఎం అనిత, ఉపాధ్యాయులు ప్రసూన కుమారి,




భారతి, బుగ్గారెడ్డి, అసునుద్దిన్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని ట్రామాకేర్ కేంద్రం

అనంతపురం: ప్రమాదాలకు గురై ప్రభుత్వ సర్వజన వైద్యశాల అత్యవసర విభాగానికి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందటం లేదని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాజువాల్టీ విధుల్లో ఉండాల్సిన వైద్యులు లేకపోవడం, పీజీ విద్యార్థులతో నెట్టుకురావటమే ఇందుకు ప్రధాన కారణమని విమర్శలు వస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అనంతపురం సర్వజన వైద్యశాలలో కేంద్రప్రభుత్వం లెవెల్ 2 ట్రామాకేర్ కేంద్రాన్ని ఏడేళ్ల కిందే ఏర్పాటు చేసింది. 2017లో రూ.89.55 లక్షల నిధులను కేటాయించి రూ.10 లక్షల మొత్తాన్ని ప్రాథమికంగా విడుదల చేసింది. ఈ విభాగానికి వైద్యులను కేటాయిస్తూ జీవో విడుదల చేశారు. ఆ తర్వాత ఈ కేంద్రంపై దృష్టి పెట్టలేదు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై చర్చించేందుకు ప్రతి మూడు నెలలకోసారి హెచ్‌డీఎస్ సమావేశాన్ని నిర్వహించాల్సి ఉంది. గత ఏడాది మే నెలలో చివరిగా ఈ సమావేశాన్ని నిర్వహించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ సమావేశం నిర్వహించలేదు. ట్రామాకేర్ నిర్మాణానికి ఎందుకు నిధులు విడుదల కావటం లేదనే అడిగే ఆస్కారం లేకుండా పోయింది. ఈ కేంద్రానికి ఇద్దరు జనరల్ సర్జన్ (ట్రైన్డ్ ఇన్ న్యూరో సర్జన్), ఇద్దరు ఆర్థోపెడిక్ సర్జన్‌లు, ఇద్దరు అనస్థీషియా వైద్యులు, ఐదు మంది సీఎంవోలు, 21 మంది స్టాఫ్ నర్సులు, 18 మంది నర్సింగ్ ఆర్డర్లీస్ 18, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్–2 ముగ్గురు, రేడియోగ్రాఫర్లు ఆరు, డ్రైవర్లు 3, డాటా ఎంట్రీ ఆపరేటర్ ఇద్దరు, మానిపోల్ టెక్నీషియన్లు 3, ఈసీజీ టెక్నీషియన్లు 3, బయో మెడికల్ టెక్నీషియన్లు 3, ఫార్మాసిస్ట్‌లు ఇద్దరు, ఎలక్ట్రీషియన్లు ముగ్గురిని కేటాయిస్తూ జీవో నంబరు 85 విడుదల చేశారు. మొత్తంమీద 78 వైద్యులు, ఇతర సిబ్బందిని కేటాయిస్తూ



జీవో విడుదల చేసినప్పటికీ ఇప్పటివరకూ ఆచరణకు నోచుకోలేదు. ఉమ్మడి జిల్లా పరిధిలో రోజుకు 20 నుంచి 25 మంది దాకా రోడ్డు ప్రమాదాలకు గురై చికిత్స కోసం అనంతపురం సర్వజన వైద్యశాలకు వస్తున్నారు. సకాలంలో వైద్యులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించాల్సి ఉంటుంది. వీరికి క్యాజువాల్టీలోనే సేవలు అందిస్తున్నారు. అక్కడేమో 300 నుంచి 400 మంది వివిధ సేవలు అందిస్తున్నారు. కొన్ని విభాగాలకు సంబంధించి అప్పటికప్పుడు వైద్యులకు ఫోన్‌ద్వారా సమాచారం ఇచ్చి రప్పిస్తున్నారు. క్యాజువాల్టీలో ఎక్కువ భాగం పీజీలే అందుబాటులో ఉంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. సమస్యపై పలుమార్లు డీఎంఈకు లేఖ రాశాం. డీఎంఈ ద్వారా కేంద్ర వైద్యశాఖ మంత్రికి నివేదించాం. అత్యవసర విభాగంలో రోజుకు ప్రమాద కేసులు 5 వరకు రెఫర్ చేస్తుండగా వివిధ ఆరోగ్య సమస్యలున్న వారి పరిస్థితి తీవ్రతను బట్టి మరో 5 మందిని బయటకు పంపుతున్నారు. సర్జరీ అవసరమైన వంటి కేసులను ఎక్కువగా రెఫర్ చేస్తున్నాం.

# సర్వే.. సర్వర్ సతాయింపు

అమలాపురం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేకు సర్వర్ కష్టాలు తప్పడం లేదుడాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఈ కుల గణన ప్రారంభమైంది. రాష్ట్రంలోని ప్రతి సచివాలయ పరిధిలో కుల గణన మొదలుకావడంతో సర్వర్ సమస్యకు పరిష్కారం లభించక సిబ్బంది యాతన పడుతున్నారు. క్షేత్ర స్థాయిలో వాలంటీర్లు, సచివాల య సిబ్బంది చేస్తున్న ఈ సర్వేలో ఒక్కో ఇంటి వద్ద గంటల తరబడి వేచిఉండాల్సివస్తోంది. సమస్యలేవీ తెలుసుకోకుండా అధికారులు తమపై మండిపడుతున్న తీరుపై సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని 26 మండలాల పరిధిలో వార్డు, గ్రామ సచివాలయాలు 515 ఉన్నాయి. వీటిని 9,934 క్లస్టర్లుగా విభజించి సర్వే చేపడుతున్నారు. అధికారుల గణాంకాల ప్రకారం జిల్లాలోని 6,00,964 కుటుంబాలు, 17,03,088 సభ్యులు ఉండటంతో సర్వేను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కుల గణన ప్రక్రియలో భాగంగా చేపట్టే సర్వేలో సంబంధం లేని ప్రశ్నలను యాప్‌లో నమోదు చేసుకోవడంపై ప్రజలు అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా బియ్యం కార్డు సంఖ్య, నివాసం ఉంటున్న ఇంటి రకం, మరుగుదొడ్ల సదుపాయం, తాగునీరు, గ్యాస్ సదుపాయం, పశు సంపదతోపాటు వివిధ వివరాలు సేకరిస్తుండటంతో భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందేమోనన్న సందేశాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 512 సచివాలయాల పరిధిలో 6,372 క్లస్టర్లలో సర్వే మొదలుపెట్టారు. శనివారం



సాయంత్రానికి 48,476 కుటుంబాలను పూర్తి చేయగా, 94,573 కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. రాత్రి వేళల్లోకూడా సర్వేకోసం సిబ్బంది ఉరుకులుపరుగులు పెడుతున్నారు. ఈ నెల 19న ప్రారంభమైన కులగణన ఇంటింటి సర్వే 28వ తేదీలోపు పూర్తి చేయాలి. ఇంటింటా అందుబాటులో లేనివారికోసం ఫిబ్రవరి 2వ తేదీవరకు గడువు ఇచ్చారు. వీరంతా ఆలోపు సచివాలయాలకు వెళ్తే అక్కడ వివరాలు నమోదు చేస్తారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేకు సర్వర్ ఇబ్బంది పెడుతుం డడంతో వివరాల సేకరణ సాధ్యమయ్యేనా.. అన్నిచోట్ల ఒకేసారి లాగిన్ అవుతుం డటంతో ఇబ్బందులు పడాల్సివస్తోందని సిబ్బంది వాపోతున్నారు. ఉదయం, రాత్రి అనే తారతమ్యాలు లేకుండా సర్వే పూర్తి చేసేందుకు సిబ్బంది తిప్పలుపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

## ఆగిన రీలింగ్ యూనిట్లు..

# స్తంభించిన క్రయవిక్రయాలు

హిందూపురం:బైవోల్టిన్ పట్టుగూళ్లకు అందించే ప్రోత్సాహంపై ప్రభుత్వం నాలుగేళ్లుగా నాన్చుడు ధోరణిపై భగ్గుమన్న రైతులు, రీలర్లు ఈనెల 17వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పట్టుగూళ్ల మార్కెట్‌లను మూసేసి నిరవధిక నిరసనకు దిగారు.దీంతో రాష్ట్రంలోనే అతిపెద్ద పట్టుగూళ్ల మార్కెటైన హిందూపురంలో అమ్మకాలు, కొనుగోళ్లు స్తంభించాయి. దీనిపై ఆధారపడిన 90 రీలింగ్, 10 చరకా యూనిట్లు నిలిపేశారు. వీటి ద్వారా ఉపాధి పొం దుతున్న 600 మంది కార్మికులకు పనిలేక ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన వ్యయాలు, ప్రకృతి వైపరీత్యాలు, రోగాల నుంచి పట్టుగూళ్లు పండించేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కష్టపడి పండించి మార్కెట్‌కు తీసుకొస్తే సరైన గిట్టుబాటుధర లభించటం లేదు. దీనివల్ల రైతులు ప్రోత్సాహ మొత్తం వస్తుందనే ధీమాతో గడిపేవారు. గతంలో ప్రతి నెలా ఈ డబ్బు రైతుల ఖాతాలో జమ చేసేవారు. ప్రస్తుత ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ రైతుల గురించి ఆలోచించటం లేదు. హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్‌కు ప్రతిరోజూ 5 నుంచి 6 టన్నుల బైవోల్టిన్ గూళ్లను తెలంగాణ రాష్ట్రంలోని పలుప్రాంతాలు, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి రైతులు ఇక్కడికి తీసుకొచ్చి విక్రయించేవారు. దీని ద్వారా ప్రభుత్వానికి రోజుకు రూ.24 వేల నుంచి రూ.30వేల ఆదాయం సమకూరేది. ప్రస్తుతం మడకశిర, హిందూపురం, పెనుకొండ ప్రాంతాల్లోని రైతులు పట్టుగూళ్లను స్థానికంగా విక్రయించుకొనేందుకు అవకాశం లేక ఇబ్బందులు పడుతూ కర్ణాటక ప్రాంతం శిడ్లఘట్టకు తీసుకెళ్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 20వేల మంది బైవోల్టిన్ రైతులకు అందించాల్సినది రూ.66 కోట్లు. వెయ్యిమంది రీలర్లకు రూ.6కోట్ల ప్రోత్సాహ మొత్తం అందించాల్సి ఉంది. దీనికి రైతులు ముఖ్యమంత్రి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని



వీరంతా 12 దఫాలు కలిసి సమస్య విన్నవించినా వాయిదాలు వేస్తూ వచ్చారు. నాలుగు రోజుల నుంచి నిరసన కార్యక్రమం చేస్తుంటే కనీసం పట్టిం చుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రోత్సాహ బకాయి విషయం స్థానిక పట్టుపరిశ్రమ శాఖ సహాయ సంచాలకుడు సురేశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా రైతుల డిమాండ్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. గతంతో పోల్చుకొంటే విద్యుత్తు ఛార్జీలు, కూలీల వ్యయం పెరిగాయి. మార్కెట్‌లో సిల్క్‌ధరలు పెరగాల్సిన చోట తగ్గింది. దీనివల్ల రీలర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. లాభాలు లేకున్నా ప్రత్యామ్నాయ ఉపాధి లేక ఈ రంగంలోనే కొనసాగుతున్నారు. రీలింగ్ యూనిట్ల ఏర్పా టుకు బ్యాంకులో తీసుకొన్న అప్పులు సక్రమంగా చెల్లించక అనేక ఇబ్బం దులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రోత్సాహ మొత్తం అందిస్తే ఎంతో ఊరట కలుగుతుంది.

## పత్రాలు లేకుండా తరలిస్తున్న

# రూ.1.75 కోట్లు స్వాధీనం


విడపనకల్లు,:ఎలాంటి పత్రాలు లేకుండా పెద్ద మొత్తంలో తరలిస్తున్న నగదును పోలీసులు పట్టుకున్నారు. సెబ్ అదనపు ఎస్పీ రామకృష్ణ, గుంతకల్లు డీఎస్పీ నర్సింగప్ప విడపనకల్లులో వివరాలు వెల్లడించారు.జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు అధికారుల పర్యవేక్షణలో విడపనకల్లు శివారు రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రంలో ఎస్ఐ ఖాజాహుసేన్, సెబ్ ఎస్ఐ రమణారెడ్డి ఉదయం వాహనాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో బళ్లారి వైపు నుంచి అనంతపురం దిశగా కారు వచ్చింది. దానిని తనిఖీ చేయగా రూ.1.75 కోట్లు నగదు ఉంది. దానిని నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం చౌటపల్లికి చెందిన పందాల కృష్ణారెడ్డి తరలిస్తున్నారు.ప్రస్తుతం ఆయన కర్ణాటకలోని సిరుగప్పలోని గుమ్మడి లేఅవుట్లో నివాసం ఉంటున్నారు. పోలీసులు అతన్ని నగదుకు సంబంధించిన పత్రాలను చూపించాలని ప్రశ్నించారు. దానికి సంబంధించిన ఆధారాలు లేవని, తాను



బెంగళూరులో ఇంటి స్థలాన్ని కొనుగోలు చేశానని, దానికి చెల్లించడానికి సిరుగుప్ప నుంచి నగదును తరలిస్తున్నానని చెప్పారు. ఆధారాలు లేకపోవడంతో పట్టుకున్న నగదు, వాహనాన్ని జప్తు చేసి ఐటీ అధికారులకు అప్పగిస్తున్నట్లు అధికారులు చెప్పారు.


## నగర పంచాయతీ జాగా..

# వైకాపా నాయకుల పాగా



పెనుకొండ :పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని తిమ్మాపురం ఇం దిరమ్మకాలనీకి ఆనుకొని పాత జాతీయ రహదారి పక్కనే ఉన్న రూ.కోట్లు విలువ చేసే ఖాళీ స్థలంపై వైకాపా కౌన్సిలర్లు, నాయకులు కన్నేశారు. ఆ స్థలాన్ని కాజేసేందుకు ఏకంగా షెడ్లు వేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి. తిమ్మాపూర్ గ్రామాన్ని ఇటీవలే పెనుకొండలో కలిపి నగరపంచాయతీగా మార్చారు. దీంతో అక్కడి స్థలాలకు డిమాండ్ పెరిగింది. ఈనేపథ్యంలో ఎక్కడ ఖాళీ స్థలాలు ఉంటే కాజేసేందుకు పథకాలు రచిస్తున్నారు. ఇం దిరమ్మ కాలనీకి ఆనుకొని 36 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. ఇక్కడ సెంటు భూమి రూ.10 లక్షలు పలుకుతోంది. రూ.3.60 కోట్ల విలువచేసే స్థలం కన్నేసిన అధికార పార్టీ నాయకులు 24 షెడ్ల నిర్మాణం చేపడుతున్నారు. కౌన్సిలర్లు, నాయకులు నగర పంచాయతీ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. సదరు విలువైన స్థలం పట్టణానికి సమీపంలో ఉండడంతో ఎవరైనా అడ్డు వస్తే ప్రభుత్వానికి నామమాత్రపు రుసుం చెల్లించేలా అక్రమార్కులు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. షెడ్లు నిర్మించి వ్యాపారులకు అధిక ధరలకు అద్దెకిచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి... జేబులు నింపుకొనేందుకు నాయకులు సిద్ధమైనట్లు తెలుస్తోంది. నగరపంచాయతీ ద్వారా బహిరంగ వేలం నిర్వహించి ఉంటే ఆదాయం సమకూరేది. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విలువైన భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఖాళీ స్థలంలో షెడ్ల నిర్మాణం కోసం నగర పంచాయతీ ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లను పరిశీలించి తొలగించే విధంగా తగిన చర్యలు తీసుకుంటాం.

# నాడు-నేడుకు నిధులు, సిమెంటు కొరత



ముదిగుబ్బ:నాడు–నేడు రెండో దశ పనులకు ఓవైపు నిధులు, మరోవైపు సిమెంటు కొరత వెంటాడుతోంది. పనులు ప్రారంభించి ఏడాది పూర్తయినా నేటికీ అసంపూర్తి భవనాలు వెక్కిరిస్తున్నాయి. మొదటి విడతలో 94 శాతం పనులు పూర్తికాగా రెండో విడతలో కేవలం 42 శాతమే పూర్తయ్యాయి. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండో దశ ప్రారంభంలో సిమెంటు సరఫరా చేసిన ప్రభుత్వం సగం భవనాలు పూర్తయ్యాక సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో అప్పటి వరకు సగం నిర్మాణాలు చేపట్టిన భవనాల పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయే పరిస్థితి ఎదురైంది. పనులు చివరి దశకు వచ్చిన పాఠశాలల్లో ఉపాధ్యాయులే బయట మార్కెట్లో సిమెంటు కొనుగోలు చేసి నిర్మాణాలు చేపట్టారు. మొదటి దశలో ఉన్న భవనాలు మాత్రం సిమెంటు లేక కేవలం పిల్లర్లకే పరిమితమైన దుస్థితి ఏర్పడింది. దీంతో పాఠశాలలో పాత భవనాలను కూల్చేసి కొత్తవి నిర్మించేందుకు సిమెంటు లేక ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. అరకొర వసతుల మధ్యనే పాఠాలు వింటూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలం ప్రారంభం కానుండటంతో విద్యార్థులు కనీసం నీడకూడా కరవైంది. శ్రీసత్యసాయి జిల్లాలో మొదటి విడత నాడు–నేడు కోసం మొత్తం 596 పాఠశాలలను ఎంపిక చేశారు. వాటి నిర్మాణం కోసం రూ.17,191.23 లక్షల నిధులు ఖర్చుచేశారు. రెండో విడతలో 1,081 పాఠశాలలను ఎంపిక చేసి రూ.31,656.97 లక్షలు కేటాయించారు. నాడు–నేడు పనులు జరుగుతున్న పాఠశాలలకు విడతలవారీగా నిధులను కేటాయించారు. కొన్నిచోట్ల గ్రౌండింగ్ పనులు పూర్తయ్యాక నిధులు రాకపోవడంతో నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. నిధుల కొరతతో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు,అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. రెండో విడత పనులు ప్రారంభించి ఏడాదిదాటినా నేటికీ ఒక్క భవనం కూడా నిర్మాణం పూర్తికాలేదంటే పనులు ఏమాత్రం జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. మరుగుదొడ్ల నిర్మాణాల్లో పాఠశాలలకు నిధులు రాకపోవడంతో కేవలం పిల్లర్లువేసి అలాగే వదిలేశారు. దీంతో మూత్రశాలకు వెళ్లేందుకు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.


# అంగన్‌వాడీలను ఈడ్చుకెళ్లడం సిగ్గుమాలిన చర్య

ఉరవకొండ : న్యాయమైన డిమాండ్ల సాధనకు 40 రోజులుగా ఉద్యమిస్తున్న అంగన్‌వాడీలు..తమ గోడును పాలకులకు వినిపించుకునే హక్కు లేదా..? అని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఉరవకొండలో మంత్రి పెద్దిరెడ్డి కాన్వాయ్‌ని అంగన్‌వాడీలు అడ్డుకున్న సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఎనిమిది మంది అంగన్‌వాడీలు గాయపడ్డారు. సమాచారం అందుకున్న కేశవ్ ధర్నా శిబిరాన్ని సందర్శించారు. వారికి మద్దతు పలికి, పోలీసుల చర్యలతో గాయపడిన అంగన్‌వాడీలను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రికి వినతిపత్రం ఇస్తామన్నా పట్టించుకోకుండా ముందుకుపోయే ప్రయత్నం చేయడంతోనే వారు అడ్డుకోవాల్సి వచ్చిందన్నారు. పోలీసులు, వైకాపా నాయకులు నెట్టివేయడంతో పాటు దాడి చేయడం దారుణమన్నారు. కొందరు కార్యకర్తల కాళ్లపై వాహనాలు వెళ్లిన పరిస్థితి ఉందన్నారు. ఈ దుర్మార్గపు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను తమ బిడ్డల కంటే చక్కగా చూసుకునే వారిపై ప్రభుత్వం దాష్టీకానికి తగదు. రోడ్డుపై ఈడ్చుకెళ్లడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తామన్న సీఎం జగన్ హామీ ఏమైందన్నారు. నెరవేర్చక పోగా సమ్మె చేస్తున్న వారిపై దుర్మార్గమైన చర్యలకు దిగడం బాధాకరమన్నారు. సీఎం పర్యటన సందర్భంగా వారిని జైల్లో పెడుతారేమో అని అనుమానం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలకు తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు మద్దతు సంపూర్ణంగా ఉందన్నారు.



# తప్పుల్లేని తుది ఓటరు జాబితా సాధ్యమేనా?

పుట్టపర్తి,: ఓటర్ల తుది జాబితా ఈనెల 22న విడుదల చేస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తప్పుల్లేని ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందిస్తామని అధికారులు చెబుతున్నారు. ఈసారైనా తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందిస్తారా.. లేక అవే తప్పులు పునరావృతమవుతాయా.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్ల సవరణకు సంబంధించి దరఖాస్తులు ఇంకా పరిష్కరించాల్సినవి వేలల్లో ఉన్నాయి. ఈనెల 12 వరకు దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. వీటికి సవరణలు చేసి 22న విడుదల చేసే తుది జాబితాలో పేర్లు చేర్చాలి. కానీ, ఇప్పటివరకు ఫారం 6, 7, 8 దరఖాస్తులు మొత్తం 7,111 పెండింగ్‌లో ఉన్నాయి. వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో గడువు సమీపిస్తోంది. ఈ తక్కువ సమయంలో



బీఎల్వోలు దరఖాస్తులను ఎంత వరకు సవరిస్తారనేది వేసి చూడాల్సి ఉంది. ఈనెల 22న విడుదల చేసే తుది జాబితాలో ఎటువంటి తప్పులు ఉండకూడదని ప్రతిపక్ష పార్టీలు పట్టుపడుతున్నాయి.

## రాష్ట్రస్థాయి పోటీలను


# ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు



ఉట్నూర్, : ఉట్నూర్ పట్టణంలోని కుమ్రం భీం(కేబీ) ప్రాంగణంలో గురుకులాల ఇంటర్ సొసైటీ లీగ్ రాష్ట్రస్థాయి పోటీలను ఖానాపూర్, బోథ్ ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, జాదవ్ అనిల్‌కుమార్‌తో కలిసి ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించడంతోపాటు విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. గ్రామాల్లోని ఆణిముత్యాలను వెలికి తీసేందుకే రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో గ్రామస్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు ఫిబ్రవరిలో సంసద్ ఖేల్ నిర్వహించనున్నామన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. కేజీబీవీ, గురుకులాలను అప్‌గ్రేడ్ చేయాలని గురుకులాల డైరెక్టర్‌ను కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే జాదవ్ అనిల్ మాట్లాడుతూ.. బోథ్ నియోజకవర్గంలోని జాతర్ల గ్రామంలో కేసీఆర్ ప్రభు త్వం ఏర్పాటు చేసిన క్రీడాపాఠశాలలో కూడా రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించాలని కోరారు. అనంతరం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్, ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, మాజీ ఎంపీ నగేశ్, నాయకురాలు కుమ్రం ఈశ్వరీబాయి పాల్గొన్నారు.

# భారత్‌లో నానాటికీ కుంటుపడుతున్న విద్యారంగం

## 14 ఏండ్లు పైబడినా ఎల్‌కేజీ స్థాయి చదువులే!



ప్రపంచానికి ఎంతో మంది మేధావులను అందించిన భారత్‌లో విద్యారంగం నానాటికీ కుంటుపడుతున్నదా? ఈ ప్రశ్నకు అవుననే సమాధానమే వినిపిస్తున్నది. దేశంలోని 14-18 ఏండ్ల యువతలో 86.8% మంది బడుల్లో చేరినప్పటికీ వారిలో 25 శాతం మంది తమ ప్రాంతీయ భాషల్లో కనీసం రెండో తరగతి పాఠ్యపుస్తకాలను కూడా అనర్గళంగా చదవలేకపోతున్నట్టు విద్యారంగ వార్షిక స్థితిగతుల నివేదిక(ఏఎస్ ఈఆర్-అసర్) వెల్లడించింది. దేశీయంగా 26 రాష్ట్రాల్లోని 28 జిల్లాల్లో ప్రథమ్ ఫౌండేషన్ సంస్థ ఈ సర్వేను నిర్వహించింది. మూడు అంకెలను ఒక అంకెతో భాగించలేని వారు 50 శాతానికి పైగా ఉన్నారు. కేవలం 43.3 శాతం విద్యార్థులు 3, 4 తరగతుల్లో వాడే ఈ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కేవలం 57.3 శాతం విద్యార్థులు మాత్రమే ఇంగ్లిష్ పదాలను చదవగలుగుతున్నారని నివేదిక పేర్కొన్నది. 2022లో 14 ఏండ్ల వయస్కుల్లో 3.9% మంది, 18 ఏండ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో 32.6% మంది అసలు విద్యాసంస్థల్లోనే చేరలేదని నివేదిక తేల్చింది. 11, 12 తరగతుల విద్యార్థుల్లో 55.7% మంది ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ స్ట్రీమ్‌ను ఎంచుకున్నట్టు తెలిపింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) స్ట్రీమ్‌ను ఎంచుకునేందుకు యువతులు ఆసక్తి చూపడం లేదని, 2022లో కేవలం 28.1% మంది యువతులు, 36.3% మంది యువకులు 'స్టెమ్' స్ట్రీమ్‌లో చేరారని పేర్కొన్నది. 5.6% యువత మాత్రమే వృత్తి శిక్షణ లేదా సంబంధిత కోర్సుల్లో చేరినట్టు స్పష్టం చేసింది. కొవిడ్ సంక్షోభ సమయంలో చాలా కుటుంబాలు జీవనోపాధిని కోల్పోవడం వల్ల ఎంతో మంది పాత విద్యార్థులు బడుల నుంచి తప్పుకున్నారన్న వాదన నిరాధారమైనదని పేర్కొన్నది. 2022లో పాఠశాలల్లో చేరిన 6-14 ఏండ్ల పిల్లల శాతం గతంలో కంటే మెరుగుపడినట్టు వెల్లడించింది. 2010 సంవత్సరంలో 96.6, 2014లో 96.7, 2018లో 97.2 శాతంగా ఉన్న ఈ రేటు 2022లో 98.4 శాతానికి పెరిగినట్టు అసర్ వివరించింది. 17-18 ఏండ్ల మధ్య వయస్కుల్లో 23.9 శాతం విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారు. సర్వేలో భాగంగా రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో విద్యార్థుల అభిప్రాయాలు సేకరించారు. పోలీస్, టీచర్, ఇంజినీర్, డాక్టర్%౩ా% భవిష్యత్తులో ఏమవుతామంటే అత్యధిక మంది నోటి నుంచే వచ్చే ఉద్యోగాల పేర్లు ఇవే. పోలీసు అవ్వాలని ఉన్నదని 4% మంది అమ్మాయిలు, 9.8% మంది అబ్బాయిలు ఆకాంక్ష వెలిబుచ్చారు. టీచర్ అవుతామన్న వారిలో అత్యధికంగా 15.5 శాతం అమ్మాయిలుంటే, 8.9 శాతం అబ్బాయిలున్నారు. ఇక డాక్టర్ 14.2 శాతం అమ్మాయిలుంటే, 4.4 శాతం అబ్బాయిలున్నారు.

# ప్లాస్టిక్ నిషేధం.. ఉత్తర్వులకే పరిమితం



వరంగల్ : వరంగల్ నగరంలో ప్లాస్టిక్ నిషేధం అమలు ఉత్తర్వులకే పరిమితం అయింది. ఎక్కడ చూసినా అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రజలు కూడా విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. నిషేధాన్ని ఇటు వ్యాపారులు.. అటు వినియోగదారులు బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ నగరంలోనూ అమలుకు అధికారులు చిత్తశుద్ధి చూపడం లేదు. కాజీపేట, హనుమకొండ, వరంగల్ త్రినగరాల్లో కొందరు హోల్‌సేల్ వ్యాపారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను హైదరాబాద్, విజయవాడ నుంచి పెద్ద ఎత్తున తెప్పించి విక్రయిస్తున్నారు. వరంగల్ పాత బీటుబజారు, బట్టల బజారు, పిన్నావారివీధి, కాశీబుగ్గ, పోచమ్మమైదాన్, వరంగల్ స్టేషన్‌రోడ్, అండర్‌బ్రిడ్జి, హనుమకొండ ప్రాంతంలో కొత్తూరు జెండా, టైలర్ స్ట్రీట్, కుమార్‌పల్లి మార్కెటు, సుబేదారి, అదాలత్, కాజీపేట ప్రధాన కూడలిలోని దుకాణాల్లో బహిరంగంగానే ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ఇతర వస్తువుల అమ్మకాలు జరుగుతున్నాయి. ఇతర నగరాల నుంచి ప్రతిరోజూ 20-25 టన్నుల ప్లాస్టిక్ వస్తువులు వరంగల్‌కు వస్తున్నట్లు అంచనా. దేశంలో సూరత్, వరంగల్ నగరాలను ప్లాస్టిక్ రహితంగా చేసేందుకు గత రెండేళ్ల క్రితం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) తయారు చేసేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రైవేటు సంస్థ రంగంలోకి దిగింది. రెండు, మూడు నెలల పాటు వరంగల్ నగరంలోనే మకాం వేసి ప్లాస్టిక్ అమ్మకాలు, వినియోగం, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రత్యామ్నాయ చర్యలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. నగరంలోని 66 డివిజన్లలో రోజుకు 280-300 టన్నుల చెత్త వెలువడుతుంటే.. అందులో ప్లాస్టిక్ వ్యర్థాలు 40-60 టన్నులు ఉంటున్నట్లు గుర్తించారు. అందులో ఎక్కువ శాతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు, పిల్లల తినుబండారాల ప్యాకెట్లు ఉంటున్నాయి. దీంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రీ సైక్లింగ్ (పునర్వినియోగం) కోసం రూ.2 కోట్లతో యంత్రాలు కొనుగోలు చేయాలని ప్రతిపాదించారు. నగరంలో ప్లాస్టిక్ అమ్మకాలు, వినియోగంపై నిరంతరం దాడులు నిర్వహించేందుకు గ్రేటర్ వరంగల్ ప్రజారోగ్య విభాగం నుంచి 10 మందితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. మొదట్లో తనిఖీలు చేసి దుకాణాలు, హోటళ్లు, బేకరీలు, కిరాణం, ఇతర చిన్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. రెండు లారీల ప్లాస్టిక్‌ను ఓ సిమెంటు పరిశ్రమకు తరలించేశారు. గతేడాది నుంచి ప్రత్యేక బృందం నిస్తేజంగా మారింది. కొందరు వ్యాపారుల నుంచి ప్రజారోగ్య విభాగం క్షేత్రస్థాయి ఉద్యోగులకు నెలవారీ మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పది మంది ఒప్పంద ఉద్యోగులు పని చేయకుండానే జీతం పొందుతున్నట్లు తెలిసింది.

# ఓరుగల్లులో ఐటీ విస్తరణకు అడుగులు



వరంగల్: హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండో అతి పెద్ద నగరం.. రవాణా, వాణిజ్య పరంగా అన్ని అనుకూలతలున్న ప్రాంతం.. ఐటీ రంగం విస్తరణకు బోలెడు అవకాశాలున్న వేదిక ఓరుగల్లు.. ఇక్కడ ఐటీ సేవల్ని విస్తరించాలని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. విప్రో కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీని కోరారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక' సదస్సులో భాగంగా వీరు సమావేశమయ్యారు. ద్వితీయ శ్రేణి నగరాల్లో విప్రో సేవలు విస్తరించాలని.. ఇందుకు వరంగల్ నగరాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరడం శుభ పరిణామం. రాజధాని హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఓరుగల్లులో ఐటీ రంగ విస్తరణకు అడుగులు పడడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో హనుమకొండలోని మడికొండలో ఐటీ పార్కు నిర్మాణం జరిగింది. మూడు నాలుగు కంపెనీలు ముందుకొచ్చి భవనాలు నిర్మించి తమ సేవలను ప్రారంభించాయి. ఐటీ పార్కు ఏర్పాటుచేసిన మడికొండ ప్రాంతంలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించకపోవడంతో ఆశించిన స్థాయిలో బహుళ జాతి కంపెనీలు రాలేదు. ఈ క్రమంలో ఇప్పటి ప్రభుత్వం ఐటీ రంగం విస్తరణకు ఓరుగల్లు వేదికగా అడుగులు వేయడం వల్ల భవిష్యత్తులో ఈ నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఐటీ సేవల్లో బహుళజాతి సంస్థ అయిన విప్రో సుమారు 167 దేశాల్లో తమ సేవలు అందిస్తోంది. హైదరాబాద్‌తోపాటు, బెంగళూరు, ముంబయి, మైసూరు, పుణె, తిరువనంతపురం తదితర నగరాల్లో ఇప్పటికే తమ కార్యాలయాలు ఏర్పాటుచేసి భారీ పెట్టుబడులు పెట్టి వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించి సేవలు అందిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు ముందుకొచ్చి ఓరుగల్లులో కార్యాలయం ఏర్పాటుచేస్తే కనీసం వెయ్యి మంది నిపుణులకు కొలువులు దక్కే అవకాశం ఉంది. నగర శివారులోని మడికొండలో టెక్‌మహీంద్రాతోపాటు, సైయెంట్ తదితర సాఫ్ట్‌వేర్ కంపెనీల ఏర్పాటుకు గత సర్కారు స్థలం ఇచ్చింది. అక్కడే మరిన్ని కంపెనీలను తీసుకురావాలని యోచించినా సమీపంలో డంపింగ్ యార్డు ఉండడంతోపాటు, ఐటీ ఉద్యోగులకు అనుకూలమైన వాతావరణం లేదు. ఈ క్రమంలో అక్కడ డంపింగ్ యార్డును తొలగించి ఐటీ కంపెనీల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించడమో లేదా నగర శివారుల్లో కనీసం 50 నుంచి వంద ఎకరాల భూసేకరణ చేపట్టి ఐటీ పరిశ్రమకు కేటాయించడమో చేయాలి. గత ప్రభుత్వం హనుమకొండ నగరం నడిబొడ్డునే భారీ ఐటీ టవర్‌ను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రతిపాదన అటకెక్కింది. ఈ క్రమంలో విప్రో రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానాన్ని మన్నించి కాకతీయుల రాజధానిలో కాలు మోపితే నగరంలో ఒక బహుళజాతి సంస్థ వచ్చినట్టు ఉంటుంది. తద్వారా మరిన్ని పెద్ద కంపెనీలు భవిష్యత్తులో వస్తాయి.

# ప్రభుత్వ దవాఖానలో విభేదాలు




విద్యానగర్, : జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గత నెల 12న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దవాఖాన అభివృద్ధి కమిటీ (హెచ్‌డీసీ) చైర్ పర్సన్‌గా ఉన్న ఆమె పలు విషయాలపై విచారణ జరపాలని కోరారు. 2022 జనవరి నుంచి హెచ్‌డీసీ సమావేశం నిర్వహించడం లేదని, హెచ్‌డీసీ నుంచి ఆమోదం పొందాల్సిన ఫైల్స్ తనకు రావడం లేదని, దవాఖానకు ప్రభుత్వం నుంచి వస్తున్న, హెచ్‌డీసీ నుంచి కొనుగోలు చేస్తున్న మందుల వివరాలు తనకు తెలుపడం లేదని, ప్రజాప్రతినిధులు ఫోన్ చేస్తే అధికారులు స్పందించడం లేదని, తదితర విషయాలపై విచారణ చేపట్టాలని ఆమె కోరారు. ఈ మేరకు కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా వైద్యాధికారి లలితాదేవిని విచారణ అధికారిగా నియమించి విచారణ చేయించారు. జడ్పీ చైర్‌పర్సన్ ఫిర్యాదుతోపాటు ఉన్నతాధికారులకు అందిన మరిన్ని ఫిర్యాదులపై విచారణాధికారి విచారణ చేసినట్టు తెలుస్తున్నది. దీంతో పలువురు వైద్యులు, సిబ్బంది పరస్పర ఆరోపణలు చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో మరింత లోతుగా విచారణ జరిపినట్టు సమాచారం. దీంతో సంబంధిత సిబ్బంది అక్రమాలు బహిర్గతం కాగా, పూర్తి స్థాయి నివేదికను కలెక్టర్‌కు విచారణాధికారి సమర్పించినట్లు తెలుస్తున్నది. పరస్పర ఆరోపణలు చేసుకుంటున్న దవాఖాన వర్గాలు.. కలెక్టర్ చర్యలపై కూడా రకరకాలుగా చర్చిస్తున్నారు. అసలు కలెక్టర్‌కు చర్యలు తీసుకునే అధికారమే లేదని, నిబంధనల ప్రకారం ఆ అధికారం సంబంధిత కమిషనర్‌కు మాత్రమే ఉంటుందని ఓ వర్గం తమ వాదనను తెరపైకి తెచ్చినట్టు తెలుస్తున్నది. తమకు ఏమి కాదన్న ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇదే సమయంలో కృష్ణప్రసాద్‌పై కమిషనర్ చర్యలు తీసుకుంటే. అదే స్థాయి హోదా ఉన్న మరో వైద్యురాలిపై మాత్రం ఇక్కడే ఎలా చర్యలు తీసుకుంటారని చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో ఇప్పుడు కలెక్టర్ తీసుకున్న చర్యలు సైతం దవాఖాన వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మున్ముందు ఇంకా ఎటువంటి పరిణామాలు తలెత్తుతాయో తేలనుండగా, రోగులకు సేవలందించాల్సిన దవాఖాన వైద్యులు, సిబ్బంది వర్గాలుగా విడిపోయి.. దవాఖానను రచ్చకెక్కించడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యవస్థను చక్కదిద్దేందుకు ఉన్నతాధికారులు రంగంలోకి దిగాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నివేదిక ఆధారంగా కలెక్టర్ ఇప్పటికే పలువురు సిబ్బందిపై వేటు వేశారు. ఆ మేరకు కొంత మందిని డిప్యూటేషన్‌పై పంపగా, మరికొంత మందికి షోకాజ్ నోటీసులు, ఇంకొందరికి మెమోలు ఇచ్చారు. డీసీహెచ్‌ఎస్ కృష్ణప్రసాద్‌పై చర్యల కోసం వైద్య విధాన పరిషత్ కమిషనరేట్‌కు నివేదించారు. ఆ మేరకు డీసీహెచ్‌ఎస్‌గా కరీంనగర్‌లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఆయనకు తిరిగి పెద్దపల్లిలో పోస్టింగ్ ఇస్తూ కమిషనరేట్ నుంచి ఆదేశాలు ఇచ్చారు. మిగతా వారిలో ఆర్‌ఎంవో జ్యోతికి మెమో ఇస్తూ జమ్మికుంటకు వర్క్ ఆర్డర్ ఇచ్చారు.

# జిల్లాలో పెరుగుతున్న క్షయ కేసులు



పాలకుర్తి : క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి. 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' పథకంలో క్షయ బాధితులను గుర్తించేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ ఇంటింటి సర్వే చేపట్టింది. క్షయ కేసులు పెరిగినట్లు ఈ సర్వేలో గుర్తించారు. గత రెండేళ్లుగా వైద్య సిబ్బంది గ్రామాల్లో వాహనాల్లో తిరుగుతూ గ్రామస్థులకు క్షయ, మధుమేహం, హెచ్‌ఐవీ, రక్తపోటు తదితర నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, సాంకేతిక బృందం సభ్యులు కలిసి ఈ పరీక్షలు చేస్తున్నారు. బాధితులకు ఆర్థిక సాయం : కేంద్ర ప్రభుత్వం క్షయ బాధితులకు ప్రతినెలా రూ.500 చొప్పున అందజేస్తోంది. వైద్య పరీక్షల్లో వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగితేనే ఈ సాయం అందజేస్తున్నారు. రోగులు పౌష్టికాహారం తీసుకునేందుకు ఈ సొమ్మును వినియోగించుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో సుమారు 627 మంది బాధితులకు నెలనెలా నగదు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో 11 ఎండీఆర్ కేసులు ఉన్నాయన్నారు. వాహనంలోనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మూడు నెలలకోసారి ప్రత్యేక గ్రామాలను గుర్తించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ప్రత్యేక వాహనంలో అమర్చిన అత్యాధునిక యంత్రంలో అనుమానితులకు తెమడ పరీక్షలు చేస్తున్నారు. కేవలం రెండు గంటల్లోనే పరీక్షల ఫలితాలు వస్తాయి. గతంలో క్షయ పరీక్షలు చేయించుకోవాలంటే జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది.

జిల్లాలో క్షయ రోగులను గుర్తించి మెరుగైన చికిత్స అందిస్తున్నాం. ఇటీవల నిర్వహించిన సర్వేలో సుమారు 822 మంది బాధితులను గుర్తించాం. వారందరికీ సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నా. గ్రామాల్లో తిరుగుతూ ప్రత్యేక వాహనంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాం. వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా ఉచితంగా మందులతో పాటు రూ.500 అందజేస్తున్నాం. బాధి తులు ప్రణాళికాబద్ధంగా చికిత్స తీసుకుంటే కచ్చితంగా వ్యాధిని నయం చేయవచ్చు.

# సమీకృత పాలన సక్సెస్!



ఖమ్మం: ఒకేచోట పలు శాఖలతో కూడిన సమీకృత పాలన జిల్లాలో విజయవంతమైంది. నూతన కలెక్టరేట్ ద్వారా సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చే ప్రజలకు దూరాభారం తగ్గడమే కాక అధికారుల సమీక్షలకు సమయం కలిసొస్తోంది. గత ఏడాది జనవరి 18న జిల్లా కేంద్రానికి సమీపంలోని వి.వెంకటాయపాలెంలో నిర్మించిన నూతన కలెక్టరేట్(ఐడీఓసీ)లో ప్రజాపాలన ప్రారంభమైంది. ఒకే భవనంలోకి 31 శాఖలు రావడంతో అటు ప్రజలు, ఇటు అధికారులకు పనులు సులువవుతున్నాయి. కాగా, కొత్త కలెక్టరేట్ ప్రారంభించి గురువారంతో ఏడాది పూర్తికానుంది. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం సమీపాన 20.10 ఎకరాల భూమిని సేకరించి రూ.53.20 కోట్లతో నూతన కలెక్టరేట్ నిర్మించారు. ఇందులో భూసేకరణకు రూ.21.76 కోట్లు వెచ్చించారు. మొత్తం 1,59,307 చదరపు అడుగుల్లో కలెక్టరేట్ నిర్మాణం జరగగా.. గ్రౌండ్ ఫ్లోర్ 53,940 చదరపు అడుగుల్లో, మొదటి అంతస్తు 50,874 చదరపు అడుగుల్లో, రెండో అంతస్తులో 54,493 చదరపు అడుగుల్లో నిర్మాణాలు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీఆర్ఓ చాంబర్లే కాక సమావేశ హాల్, ఎన్ఏసీ, వీడియో కాన్ఫరెన్స్, కలెక్టరేట్ ఉద్యోగుల విభాగాలు ఉన్నాయి. ఇక మొదటి అంతస్తులో స్టేట్ చాంబర్(మంత్రులు, అధికారులు వచ్చినప్పుడు ఉపయోగపడేలా), వీసీ హాల్, ఇతర శాఖలకు సంబంధించిన కార్యాలయాలు, రెండో అంతస్తులో వీసీ హాల్, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. పార్కింగ్ షెడ్ లేక తొలి రోజుల్లో ఉద్యోగులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఇబ్బంది పడ్డారు. అయితే, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కలెక్టర్ గౌతమ్ సోలార్ పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేయించారు. పైన సోలార్ ప్యానళ్లతో షెడ్లు నిర్మించగా, కలెక్టరేట్‌కు సరిపడా విద్యుత్ ఉత్పత్తి కావడమే కాక ఉద్యోగుల వాహనాల పార్కింగ్ కష్టాలు తీరాయి. ఇక చిల్డ్రన్స్ ప్లే ఏరియా, అతిపెద్ద సమావేశ మందిరం, మినీ మీటింగ్ హాళ్లు, వీడియో కాన్ఫరెన్స్‌కు ప్రత్యేకంగా హాల్ ఈ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఉన్నాయి.

# గుడిసెవాసులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి




కరీంనగర్: జగిత్యాలలో గుడిసెవాసులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, అరెస్టు చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని సీపీఎం జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు జి.నాగయ్య, భూపాల్ డిమాండ్ చేశారు. కరీంనగర్ కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగిత్యాలలో 6 నెలలుగా సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని, జీవిస్తున్నారని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న ఈ స్థలంలో పేదలు గుడిసెలు వేస్తే తప్పేంటని ప్రశ్నించారు. పేదలు, సీపీఎం నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి, జైల్లో వేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. జగిత్యాల పోలీసులు అత్యుత్సాహంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తూ పేదలపై దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపించారు. అరెస్టు చేసినవారిని విడుదల చేయకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఎం బృందం జైలు వద్దకు వెళ్లి, అరెస్టయిన నాయకులు తిరుపతి నాయక్, బాలకృష్ణ, సులోచన, రమేశ్, రజియా సుల్తానా తదితరులను పరామర్శించింది. రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటరమణ,

జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకట రెడ్డి, గుడికందుల సత్యం, జి.బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ శివారులోని టీఆర్‌నగర్‌లో గుడిసెవాసులపై పోలీసులు దాడిని ఖండి స్తున్నామని సీపీఎం రాష్ట్ర నాయకుడు గీట్ల ముకుందరెడ్డి అన్నారు. జగి త్యాలలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బాలకృష్ణతోపాటు 20 మంది సీపీఎం నాయకులను రిమాండ్ చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా చేస్తుంటే చూసీచూడనట్లు వ్యవహ్తస్తున్న అధికారులు పేదలపై తమ ప్రతాపం చూపిస్తున్నారని మండిపడ్డారు. సీపీఎం నాయకులను విడుదల చేయడంతోపాటు గుడిసెలను కూల్చిన స్థలంలోనే పేదలకు ఇళ్లు నిర్మించి, ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి:ఎమ్మెల్యే

పెద్దపల్లి : ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లిలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో పీఆర్టీయూ కాలెండర్‌ను ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కాల్వశ్రీరాంపూర్‌లో సోమవారం ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమతల్లి బోనాల వేడుకలకు హాజరయ్యారు. ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఓదెల మండలం గుంపులలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముగ్గులను తిలకించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయాచోట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. 317జీఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని, సీపీఎస్ రద్దుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్, గౌరెడ్డిపేటలో పలు సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల మానేటి రంగనాయక స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించనున్న సమక్క-సారలమ్మ జాతర ఏర్పా ట్లను ఎమ్మెల్యే విజయరమణరావు పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగుకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, ఉపాధ్యాయ నాయకులు బండ ఓదెలు, నారాయణ, రాధ, లక్ష్మీప్రసన్న, రాజన్న, సతీశ్‌బాబు, శ్రీనివాస్,



హరికృష్ణ, రజమౌళి, గోపగాని సారయ్యగౌడ్, అంతటి అన్నయ్యగౌడ్, ఉప్పు రాజు, బోడ్డుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, నూగిల్ల మల్లయ్య, కాల్వశ్రీరాంపూర్ బోనాల వేడుకల్లో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్, సభ్యులు చొప్పరి సదానందం, చిలువేరు శ్రీనివాస్, రానవేన క్రాంతి, చెప్పాల శ్రీనివాస్, రానవేన రమేశ్, అక్కల రవి, బంగారి శ్రీనివాస్, బండారి ఓదెలు, మాజీ ఎంపీటీసీ బంగారి లావణ్యరమేశ్, నాయకులు చేతి ధర్మయ్య, అక్కల బాపన్న, గుంపులలో ఎంపీటీసీ తిప్పారపు శారదాసంపత్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, రాఘువాపూర్, గౌరెడ్డి పేట సర్పంచ్‌లు ఆడెపు వెంకటేశం, కొమ్ముశ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలు, వృద్ధులే టార్గెట్

రామారెడ్డి, : ఒంటరిగా వెళ్తున్న మహిళలు, వృద్ధులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న దంపతులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్డిపేట గ్రామానికి చెందిన గడీల భైరయ్య ఓ ప్రైవేటు న్యూస్ చానల్‌లో పనిచేస్తున్నాడు. కుటుంబ పోషణ భారంగా మారడంతో సులభంగా డబ్బులు సంపాదించాలని ఆలోచించాడు. ఈ క్రమంలో రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న మహిళలు, వృద్ధులకు మాయమాటలు చెప్పి, భయపెట్టి డబ్బులను డిమాండ్ చేసేవాడు. ఈ క్రమంలోనే మండలంలోని ఫకీరాతండా రోడ్డు వద్ద జగదాంబతండా గ్రామానికి చెందిన భూక్యా ధూలి ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్నది. భైరయ్య, ఆయన భార్య భాగ్యలక్ష్మి బైక్‌పై వస్తూ.. ఆమెను మాట్లాడించారు. 'నీ భర్త మరణించాడు కదా.. నీకు రూ.40 వేలు వస్తాయి. అందుకు కొంత డబ్బు ఖర్చు అవుతుంది. బైక్ వెనుకాల కూర్చున్న మేడం ఇప్పి స్తారు' అని భైరయ్య చెప్పాడు. ఆయన మాటలను నమ్మిన



ధూలి డబ్బులను తీయగా.. రూ.ఆరు వేలు లాక్కొని అక్కడి నుంచి పారి పోయారు. దీంతో బాధితురాలు 12వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు 15వ తేదీన వాహనాలను భైరయ్య భాగ్యలక్ష్మి అక్కడి నుంచి పారిపోయే ప్రయత్నం చేశారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని పట్టుకొని విచారించగా.. నేరాన్ని అంగీకరించారు. వారి వద్ద నుంచి రూ.ఐదు వేలు నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

## బినామీ డీలర్ల గుర్తింపునకు చర్యలు



వరంగల్ : బినామీ డీలర్లను గుర్తించేందుకు అధికారులు రేషన్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఆయా రేషన్ షాపులో ఆర్డీవో జారీ చేసిన ఆథరైజేషన్ కాపీ, ఈ-పాస్ యంత్రంలోని పేర్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. డీలర్లలో బినామీలు ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో ప్రభు త్వం తనిఖీలకు ఆదేశించింది. ఈ మేరకు వరంగల్ జిల్లాలో ఉన్న 509 రేషన్ దుకాణాల్లో తనిఖీల నిర్వహణకు తాజాగా కలెక్టర్ ప్రావీణ్య 13 బృందాలను ఏర్పాటుచేశారు. తహసీల్దార్లతో పాటు ఏసీఎస్‌లు, డీటీసీఎస్‌లు, యూడీఆర్‌ఐలు ఇందులో ఉన్నారు. ఆయా మండలంలోని తహసీల్దార్, జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలోని క్షేత్రస్థాయి సిబ్బంది విధిగా తనిఖీల్లో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించారు. దీంతో జిల్లాలో అధికారులు తనిఖీలు ప్రారంభించారు. తొలిరోజు ఉర్సుగుట్టలోని రేషన్ షాపుల్లో తనిఖీలు చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్‌తో పాటు ఏసీఎస్‌వో ఇందులో పాల్గొన్నారు. ఇలా జిల్లాలోని ప్రతి దుకాణాన్ని తనిఖీ చేస్తామని, ఎక్కడైనా బినామీ డీలర్ ఉన్నట్లు రుజువైతే సదరు వ్యక్తిపై 6ఏ కేసుతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తామని చందన్‌కుమార్ వెల్లడించారు. అలాగే బియ్యం నాణ్యతను పరిశీలించి, నాణ్యమైనవి సరఫరా చేయకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీ నివేదికలను ఎప్పటికప్పుడు కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. తనిఖీ సమయంలో దుకాణంలో ఒరిజినల్ డీలర్ మాత్రమే దుకాణం నిర్వహించాలని, రికార్డుల ప్రకారం నిల్వలు ఉండాలని, ఈ-కేవైసీ డేటాను వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు చందన్ కుమార్ చెప్పారు. ప్రతి డీలర్ తమ దుకాణం వివరాలు, జిల్లా పౌరసరఫరాల అధికారి, సంబంధిత తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్(సివిల్ సప్లయ్) మొబైల్ నంబర్లతో కూడిన బోర్డు, టోల్‌ఫ్రీ నంబర్ 1937 వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించి, ఆథరైజేషన్ కాపీ, ధరల పట్టికను కూడా ఏర్పాటు చేయాలని, తుకానికి లీగల్ మెట్రాలజీ స్టాంప్ ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

## నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలి




పెద్దపల్లి, :సాగు, గృహావసరాల కోసం నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలని ఉద్యోగులు, సిబ్బందికి టీఎస్ఎన్‌పీడీసీఎల్ చైర్మ న్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి సూచించారు. టీఎస్ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్) పీ మోహన్‌రెడ్డి, డైరెక్టర్ (ఐపీసీ) పీ గణపతి, డైరెక్టర్ (కమర్షియల్) సంధ్యారాణి, డైరెక్టర్ (ఫైనాన్స్) తిరుపతిరెడ్డితో కలిసి పెద్దపల్లిలో సర్కిల్ విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, 33 కేవీ, 11 కేవీ ఫీడర్లలో అంతరాయాలు తగ్గించాలని సూచించారు. వినియోగదారులతో సత్సంబంధాలను పెంపొందించుకోవాలని, అంకిత భావంతో పనిచేసి సం స్థ పురోగతిలో భాగస్వాములు కావాలని నిర్దేశం చేశారు. ఇంజినీర్లు, సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీకి చెందిన 515 మంది వినియోగదారులు కులధ్రువీకరణ పత్రా లు సమర్పించలేదని, వారుఏఈ (ఆపరేషన్) కార్యాలయంలో అందించి 101యూనిట్లకు రాయితీ పొందాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం గృహజ్యోతి స్కీం కింద వినియోగదారుడికి 200 యూనిట్ల రాయితీ పథకానికి అర్హులు కావాలంటే తప్పకుండా విద్యుత్ మీటర్ నంబర్ ఉండాలని, కనెక్షన్ లేని వారు వెంటనే మీసేవలో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ (ఏజీఎల్) కోసం మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వినియోగదారులు బకాయిలు చెల్లించి సంస్థ పురోభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. సమావేశంలో పెద్దపల్లి ఎస్ ఈ బొంకూరి సుదర్శన్, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో క్రయవిక్రయాలు షురూ..

### మిర్చి క్వింటా ధర రూ.21,300

ఖమ్మం : ఐదు రోజుల వరుస సెలవుల అనంతరం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో క్రయవిక్రయాలు ప్రారంభమయ్యాయి. మిర్చి యార్డుకు రైతులు భారీగా సరుకు తీసుకొచ్చే అవకాశం ఉన్నదని అధికారులు, వ్యాపారులు భావించినా ఆశించిన మేర విక్రయానికి రాలేదు. సెలవులకు ముందు మిర్చి ధర పడిపోవడం తదితర కారణాల వల్ల యార్డుకు 20 వేల బస్తాలు మాత్రమే విక్రయానికి వచ్చినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

ఉదయం జెండా పాట సమయానికి వివిధ జిల్లాల నుంచి 18,803 బస్తాల మిర్చి, 4,491 బస్తాల పత్తి, 14 బస్తాల పెసర, తాలు మిర్చి మరో 2,752 బస్తాలను రైతులు మార్కెట్‌కు తరలించారు. మిర్చి జెండా పాటలో గరిష్ట ధర క్వింటా రూ.21,300 పలుకగా.. మధ్య ధర క్వింటా రూ.18వేలు కాగా.. కనిష్ట ధర రూ.6,300 పలికింది. పత్తి పంట ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో గరిష్ట ధర క్వింటా రూ.6,700 కాగా..



మధ్య ధర రూ.6,300, కనిష్ట ధర రూ. 5,500 పలికింది. తాలు రకం మిర్చి గరిష్ట ధర రూ.12వేలు పలికింది. పెసర పంట గరిష్ట ధర క్వింటా రూ.5,600 చొప్పున ధర నిర్ణయించి ఖరీదుదారులు కొనుగోలు చేశారు. క్రయవిక్రయాలను మార్కెట్ కమిటీ గ్రేడ్-టూ అధికారి బజార్, అసిస్టెంట్ సెక్రటరీ వజీరుద్దీన్ పర్యవేక్షించారు.

### చేలల్లోనే తెల్లబంగారం

## కూలీల కొరతతో చెట్లపైనే పత్తి

కుమ్రంభీం ఆసిఫాబాద్ : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈ ఏడాది దాదాపు 3.30 లక్షల ఎకరాల్లో పత్తి సాగయ్యింది. వర్షాలు అనుకూలించడంతో అనుకున్న స్థాయిలో పంట పండింది. గతంలో ఎకరానికి ఐదారు క్వింటాళ్ల దిగుబడి రాగా, ఈ ఏడాది 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు వస్తోంది. మొత్తంగా 10 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటిదాకా సుమారు 6 లక్షల క్వింటాళ్ల వ్యాపారం జరిగినట్లు తెలుస్తున్నది. మొదట సీసీఐ ద్వారా పత్తి ధర క్వింటాలుకు రూ. 7100 నిర్ణయించగా, ప్రైవేటు వ్యాపారులు రూ. 7000 చెల్లించి కొనుగోలు చేశారు. గత నెల నుంచి పత్తి ధర తగ్గించి రూ. 6500 నుంచి రూ. 6800 వరకు కొనుగోలు చేస్తున్నారు. ఒకటీ రెండుసార్లు తీసిన పత్తితో పెట్టుబడి ఖర్చులు రాగా, ఇక లాభాలు వస్తాయనుకున్న సమయంలో కూలీల కొరత వెంటాడుతున్నది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్‌లలోని వేలాది ఎకరాల్లో పత్తి వృథాగా పోతున్నది. ఉపాధి హామీ పనులు ప్రారంభంకావడంతో పాటు పొరుగు జిల్లాల్లో మిర్చి, పసుపు పంటలను తీసేందుకు కూలీలు తరలివెళ్తుండగా, ఇక్కడ కొరత ఏర్పడింది. పత్తిని ఏరే కూలీలకు మొదట కిలోకు రూ. 6 చొప్పున ఇవ్వగా, ఇప్పుడు



కిలోకు రూ. 12 చొప్పున ఇస్తామన్నా రాని పరిస్థితి ఎదురైంది.. ఇక పలుచోట్లయితే ప్రతి రోజూ రూ. 300 కైకిలి ఇస్తామన్నా వెనుకడుగు వేస్తున్నారు. కుటుంబ సభ్యులు ఎక్కువగా ఉన్నవారు తమ చేలల్లోని పత్తిని వారే ఏరుకుంటున్నారు. పెద్ద ఎత్తున పత్తిని సాగుచేసిన రైతులు మాత్రం చేసేదేమీ లేక తలలు పట్టుకుంటున్నారు. పత్తి ధర పెరిగినా ఫలితం లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. లక్షలాది రూపాయల విలువ చేసే తెల్లబంగారం మట్టిపాలవుతున్నది.

## బండి' వ్యాఖ్యలు అర్థరహితం



కరీంనగర్ : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ కూలగొడుతుందని బీజేపీ ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆయన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్‌లో కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్ అనంతరం మాట్లాడారు. అంతకు ముందు వేములవాడలో రాజన్నను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకొని కోడెమొక్కు చెల్లించుకున్నారు. తర్వాత విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ముట్టుకునే ధైర్యం ఎవరూ చేయరని విషయాన్ని బండి సంజయ్ గుర్తించాలన్నారు. బండి వ్యాఖ్యలు జ్యోతిష్కుడి మాదిరిగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. అయోధ్య రామాలయం ప్రారంభం ఎన్నికల స్టంటేనని, జగద్గురువులు చెప్పినా గానీ అశాస్త్రీయంగా ఆలయ ప్రారంభోత్సవాన్ని చేయాలనుకోవడం సరికాదన్నారు. వైఫల్యం చెందిన ఎంపీలలో బండి సంజయ్ దేశంలోనే నంబర్ వన్ అని ఎద్దేవా చేశారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉంటే ఆరు గ్యారెంటీలతోపాటు పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ చేపడుతుందన్నారు. ఎవరు ఏం చెప్పినా ఆరు గ్యారెంటీల హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాముడి కటౌట్లు పెట్టుకొని బీజేపీ ఓట్లు అడిగేందుకు వస్తున్నదని మండిపడ్డారు. దేవుడిని అడ్డం పెట్టుకొని కొందరు రాజకీయ ప్రచారం చేస్తున్నారని, ఈ విషయాన్ని తాము ప్రశ్నిస్తే హిందువులకు వ్యతిరేకమంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. శివరాత్రి కంటే ముందే ఆలయాభివృద్ధిపై వీటీడీఏ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. హిందూ సంస్కృతీ సంప్రదాయం ఉన్నవారు దేశాన్ని గౌరవిస్తారని, దేవుడు తమకే సొంతం అన్నట్లుగా కొందరి వ్యవహారం ఉందన్నారు. హిందూత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ ఈ విషయంపై ఆలోచన చేయాలని ఆయన కోరారు.

## మెడికల్ దందాపై నిఘా



కోల్‌బెల్ట్: లక్షల రూపాయలు దండుకుంటున్న దళారుల దందాకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు. మెడికల్ బోర్డు వ్యవహారంలో ప్రత్యేక దృష్టి సారించారు. మెడికల్ బోర్డు వ్యవహారంలో ప్రత్యేక దృష్టి సారించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఎండీ బలరాం ఈ విషయంలో నిఘా పెంచారు. మెడికల్ బోర్డులో వైద్య పరీక్షలు పారదర్శకంగా నిర్వహించే విధంగా అధికారులను ఆదేశించారు. ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా ఫిర్యాదు చేయాలని సీఎండీ ప్రకటన విడుదల చేశారు. సింగరేణిలో 2018, ఏప్రిల్ నుంచి మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు 16,000 మంది వారసులు మెడికల్ ఇన్‌వాలిడేషన్ ద్వారా ఉద్యోగంలో చేరారు. నెలకు ఒకసారి, లేదంటే రెండు సార్లు నిర్వహించే మెడికల్ బోర్డు పరీక్షల్లో అనారోగ్య సమస్యలతో హాజరయ్యే ఉద్యోగులను వివిధ విభాగాల వైద్యులు పరీక్షించి అతను ఉద్యోగం చేయలేడని నిర్ధారిస్తే అతడి వారసునికి సంస్థలో ఉద్యోగం కల్పిస్తారు. వారసుని ఉద్యోగం కోసం తమను ఎక్కడ ఫిట్ చేస్తారోనని చాలా మంది కార్మికులు మెడికల్ బోర్డుకు వెళ్లే ముందు దళారులను నమ్మి డబ్బులు ఇచ్చే వారు. ఈ అక్రమ వ్యవహారం చాలా కాలంగా సాగుతోంది. మెడికల్ బోర్డు దందాపై ఇప్పటి వరకు రూ.కోట్లలో చేతులు మారాయి. సంస్థలో పనిచేసే వారితో పాటు బయటి వారు కూడా పైరవీల్లో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. గతంలో ఈ విషయంలో విజిలెన్సు విచారణ సాగింది. ఇందులో ఇద్దరు వైద్యులతో పాటు ఆస్పత్రిలో పనిచేసే మరికొంత మంది ప్రమేయం కూడా ఉన్నట్లు వెల్లడైంది. వారిపై సంస్థాగతంగా చర్యలు తీసుకున్నారు. అనంతరం మెడికల్ బోర్డు పరీక్షల్లో కొంత వరకు పారదర్శకంగా వ్యవహరించినా మళ్లీ దందా మొదలైంది. ప్రస్తుతం కార్మికుల మెడికల్ ఇన్‌వాలిడేషన్ విషయంలో బోర్డులో జరుగుతున్న దందాపై నూతన సీఎండీ స్పందించారు. ఇక నుంచి అలాంటి వాటికి తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు.

## హరితహారం లక్ష్యాలను వందశాతం సాధించాలి

కామారెడ్డి, : హరితహారం కింద నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం సాధించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా చిత్తశుద్ధితో కృషి చేయాలని కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హరితహారం కార్యక్రమంపై జిల్లా అటవీ శాఖాధికారి వికాస్ మీనాతో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2024-25 వార్షిక సంవత్సరాల్లో వివిధ శాఖల ద్వారా మొక్కలు నాటేందుకు లక్ష్యాలను నిర్దేశిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలన్నారు. 2024లో 26లక్షల 40 వేల లక్ష్యం నిర్దేశించుకున్నామని, 2025లో 17 లక్షల 92 వేల మొక్కలు నాటేందుకు



కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. 2026 నాటికి మొక్కలు నాటేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## కొయ్యబొమ్మలను ఆన్‌లైన్‌లో విక్రయించాలి:కలెక్టర్

నిర్మల్ : నిర్మల్ కొయ్యబొమ్మల విక్రయాలను ఆన్‌లైన్‌లో అమ్మకాలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆయన తన చాంబర్‌లో నిర్మల్ కొయ్యబొమ్మల తయారీపై డీఎఫ్‌వో, డీఆర్డీఏ,ఇండస్ట్రీ కళాకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ కొయ్యబొమ్మలను కళాకారు లు సహజతత్వం ఉట్టిపడేలా తయారు చేయడం మన దేశంలోనే కా క అంతర్జాతీయంగాఖ్యాతి గడించిందన్నారు. కళాకారులకు ఉపాధి లభించేలాఆన్‌లైన్‌ద్వారా బొమ్మలను విక్రయించేందుకు తగిన చర్యలు చేపట్టాలని,అందుకు అటవీశాఖ అధికారి సంబంధిత అధి కారులతో సమన్వయం చేసుకుంటూ సహాయసహకారాలు అందించాల న్నారు. ముఖ్యంగా పొనికి వనాన్ని ఎక్కువగా ఏర్పాటు చేసి కర్రను అందు బాటులోకి



తేవాలన్నారు.బొమ్మల ప్యాకింగ్ కోసం మహిళా సంఘాల కు శిక్షణనిచ్చి అవగాహన కల్పించాలన్నారు. డీఆర్డీవో విజయలక్ష్మి, ఈడీఎం నదీమ్ డీఎఫ్‌వో రాంకిషన్,డీఆర్డీవో విజయలక్ష్మి, ఇండస్ట్రీ అధికారి నర్సింహారెడ్డి, మేనేజర్ శంకర్, సొసైటీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

## రష్మికతో పెళ్లి రూమర్స్ పై స్పందించిన విజయ్ దేవరకొండ



టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ మరియు రష్మిక 2024 ఫిబ్రవరిలో పెళ్లి పీటలు ఎక్కనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా లైఫ్‌స్టైల్ ఆదియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ ఈ గాసిప్‌పై స్పందించారు. ఈ స్టార్ హీరో మాట్లాడుతూ... ఫిబ్రవరిలో నాకు నిశ్చితార్థం లేదా పెళ్లి జరగడం లేదు. ప్రతి రెండేళ్లకోసారి నాకు పెళ్లి చేయాలని పత్రికలు భావిస్తున్నాయి. నేను ప్రతి సంవత్సరం ఈ పుకారు వింటూనే ఉన్నాను అని అన్నారు. విజయ్ మరియు రష్మిక గీత గోవిందం మరియు డియర్ కామ్రేడ్ అనే రెండు చిత్రాలలో నటించారు.

## ‘జైలర్2’ సిద్ధమా?



2023లో ఘన విజయాన్ని సొంతం చేసుకున్న చిత్రాల్లో ‘జైలర్’ ఒకటి. రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దర్శకత్వంలో తెరకెక్కింది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించారు. బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయాన్ని నమోదు చేసిందీ చిత్రం. రూ. 600 కోట్లకుపైగా వసూళ్లు కొల్లగొట్టిన ఈ చిత్రం కొనసా గింపు కోసం రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది. ‘జైలర్ 2’ పేరుతో సామాజిక మాధ్యమాల్లో చర్చ కొనసాగుతోంది. దర్శకుడు నెల్సన్ స్క్రిప్ట్ సిద్ధం చేసే పనిలో ఉన్నారని, ఇదొక ఫ్రాంచైజీగా మారనుం దనేది తమిళ సినీవర్గాల మాట. ప్రస్తుతం రజనీకాంత్ ‘వేట్టయాన్’ అనే సినిమా చేస్తున్నారు. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇది పూర్తయ్యాక ‘జైలర్ 2’ పట్టాలెక్కే అవకాశాలు న్నట్టు సమాచారం.

# మహేశ్‌బాబు ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే అప్‌డేట్..



రీసెంట్‌గా గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్‌బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 28గా తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీ రిలీజైన తర్వాత మరోవైపు మహేశ్ బాబు ఎస్ఎస్ఎంబీ 29 (%ంంఎఎ%29)తో బిజీ అవబోతున్నాడని ఇప్పటికే వార్తలు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి. తాజాగా ప్రిన్స్ అభిమానులకు మంచి కిక్కిచ్చే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఎస్ఎస్ఎంబీ 29కు సంబంధించి డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ ఏడాది ఉగాది నుంచి రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కానుందట. అంతేకాదు ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఎస్ఎస్ఎంబీ 29 స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశానని, ఇందులో పాపులర్ హాలీవుడ్ యాక్టర్ కూడా నటించే అవకాశాలున్నాయని రైటర్ విజయేంద్రప్రసాద్ హింట్ కూడా ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని 2026 ఉగాది కానుకగా విడుదల చేయనున్నట్టు సమాచారం. యాక్షన్ డ్రామా నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కించబోతున్న ఈ మూవీలో హిందీ యాక్టర్లతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న స్టార్ యాక్టర్లను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే నెట్టింట వార్తలు షికారు చేస్తున్నాయి. ఇదే నిజమైతే జక్కన్న నుంచి మరో గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ రావడం పక్కా అయిపోయినట్టేనంటున్నారు సినీ జనాలు. ఎస్ఎస్ఎంబీ 29 కోసం రామోజీఫిలిం సిటీలో ఏకంగా రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్‌లో షూటింగ్‌కు ప్లాన్ చేస్తున్నారని.. ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఈ సెట్‌లోనే అగ్రభాగం షూటింగ్ జరుగనుండగా.. మిగిలిన భాగాన్ని ఆఫ్రికా, యూరప్‌లో ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.

## ఆ స్టార్ డైరెక్టర్ తో సినిమాకి రెడీ అయిన సూర్య..!?

తమిళ స్టార్ హీరోసూర్య గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోగా కొనసాగుతున్నాడు సూర్య. ఎప్పుడు ఒకే విధమైన పాత్రలను కాకుండా ఎప్పటికప్పుడు ఫ్రెష్ పాత్రలను ఎంచుకుంటూ వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. ఈ క్రమంలోనే తనను తాను అప్డేట్ చేసుకునే పాత్రలను ఎంచుకుంటూ ఇండస్ట్రీలో ఇప్పుడు టాప్ హీరోగా కొనసాగుతున్నాడు. రెగ్యులర్ గా ఉండే పాత్రలు చేయడానికి ఎప్పుడూ కూడా అసలు ఇష్టపడడు సూర్య. అందువల్లే ఒక గజిని శివ పుత్రుడు జై భీమ్ వంటి సినిమాలను చేసి భారీ విజయాన్ని అందుకున్నాడు. అయితే చాలా సంవత్సరాల నుండి తెలుగులో డైరెక్ట్ గా సినిమాలో చేయడం లేదు సూర్య. ఈ క్రమంలోనే చాలామంది తెలుగు స్టార్ డైరెక్టర్లు సూర్యతో డైరెక్ట్ తెలుగు సినిమా చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయినప్పటికీ కొన్ని కారణాలవల్ల ఈ సినిమాలను పోస్ట్ ఫోన్ చేస్తూ వస్తున్నాడు సూర్య. ఇప్పుడు మాత్రం మాటలు మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో సూర్యసినిమా చేయబోతున్నాడు అంటూ వార్తలైతే వస్తున్నాయి. రీసెంట్ గా త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వచ్చిన గుంటూరు కారం సినిమా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. దాంతో నెక్స్ట్ తీయబోయే సినిమా మీద గురిజి ఎలాంటి కసరత్తులు చేస్తాడో చూడాలి. ఇక ఆయన నెక్స్ట్ అల్లు అర్జున్ తో ఒక భారీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. ఇక ఈ సినిమా పూర్తి అయ్యాక సూర్యతో సినిమా చేసే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలైతే వస్తున్నాయి. త్రివిక్రమ్ అఆ సినిమా రిలీజైన తర్వాతే వీళ్ళ కాంబినేషన్



లో సినిమా రావాల్సింది కానీ అప్పటినుంచి ఇప్పటివరకు ఆ సినిమా పోస్ట్ పోన్ అవుతూ వస్తుంది. ఇక ఎట్టకేలకు అల్లు అర్జున్ తో సినిమా తర్వాత సూర్యసినిమా చేయాలని కాన్సెప్ట్ లో త్రివిక్రమ్ ఉన్నట్టుగా తెలుస్తుంది. ఇక విషయాన్ని సూర్యకి కూడా చెప్పారట. దాంతో తొందర్లోనే ఈ సినిమాకి సంబంధించిన ఆఫీషియల్ అనౌన్స్మెంట్ కూడా రాబోతున్నట్లుగా వార్తలు అయితే వస్తున్నాయి. త్రివిక్రమ్ డైరెక్షన్ లో సూర్య నటిస్తే ఆ సినిమా ఎలా ఉండబోతుంది అంటూ ఇప్పటికి ప్రేక్షకులు ఊహగానాలు కూడా వేస్తున్నారు. త్రివిక్రమ్ ఫార్మాట్ లోకి సూర్య వస్తాడా..? లేదా సూర్య స్టైల్ లో కి త్రివిక్రమ్ వస్తాడా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది..!!

## అనుదీప్ దర్శకత్వంలో...



‘జాతిరత్నాలు’ ఫేం అనుదీప్.కె.వి. దర్శకత్వంలో రవితేజ కథానాయకుడిగా ఓ సినిమాకి రంగం సిద్ధమైంది. ఈ కలయికలో సినిమా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందనుంది. ఒకవైపు స్క్రిప్ట్ పనులు కొనసాగుతుండగా... మరోవైపు తారాగణం ఎంపికపై కూడా కసరత్తులు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇందులో రవితేజ సరసన రుక్మిణీ వసంత్ కథానాయికగా నటించే అవకాశాలున్నట్టు సమాచారం. ‘సప్త సాగరాలు దాటి’ చిత్రంతో ప్రేక్షకులకు చేరువైన నటి రుక్మిణీ వసంత్. ప్రస్తుతం రవితేజ ‘మిస్టర్ బచ్చన్’ చిత్రం చేస్తున్నారు. అది పూర్తయ్యాక అనుదీప్ దర్శకత్వంలో సినిమా మొదలయ్యే అవకాశాలున్నాయి.

## ఇబ్రహీం-ఖుషీ జంటగా..?



స్టార్ల వారసులు నాయికానాయకులుగా మరో చిత్రం ముస్తాబవుతోంది. అతిలోక సుందరి శ్రీదేవి రెండో కుమార్తె ఖుషీ కపూర్, సీనియర్ నటుడు సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ జంటగా ఓ రొమాంటిక్ కామెడీ సినిమా తెరకెక్కనుంది. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించనుంది. మొదట్లో ఈ చిత్రానికి కరణ్ జోహార్‌నే దర్శకత్వం వహిస్తారనే ఊహాగానాలు వెలువడ్డాయి. కానీ ఆయన శిష్యురాలు శౌనా గౌతమ్ కెప్టెన్ బాధ్యతలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆ వార్తలకు బలం చేకూర్చుతున్నట్టుగా ఉన్న ఫొటోని కరణ్ ఆదివారం సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ‘శౌనా.. నా ప్రేమాశీస్సులు ఎల్లప్పుడూ నీకు ఉంటాయి. లెట్స్ గో.. డే వన్’ అని కామెంట్ చేశారు. ఈ ఫొటోలో శౌనా క్లాప్‌బోర్డ్ సైతం పట్టుకొని ఉండటంతో.. అధికారికంగా చిత్రీకరణ ప్రారంభం అయినట్టు సమాచారం.

## టమాట ఎక్కువ తింటే ఈ సమస్యలు తప్పవు?

టమాట లేని కూర ఏది ఉండదు. ఈ టమాట అనేది మన ఆరోగ్యానికి చాలా విధాలుగా మేలు చేస్తుంది. టమాటాల్లో ఫాస్పరస్, పొటాషియం, కాల్షియం, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, యాంటీ ఇన్ఫ్లమేటరీ తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్లు ఏదైనా అతిగా తీసుకుంటే అనర్థమే. టమాటాల విషయం లోనూ ఇది వర్తిస్తుంది. కొందరు తమ ఆహారంలో టమాటాలను ఎక్కువగా వినియోగిస్తుంటారు. అయితే ఎన్ని ప్రయోజనాలున్నా, రుచిగా ఉన్నా టమాటాలు ఎక్కువగా తినడం అంత మంచిది కాదు. ముఖ్యంగా ఈ అనారోగ్య సమస్యలున్న వారు టమాటాలు ఎక్కువగా తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. టమాటాలో హిస్టామిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరంలో అలర్జీల సమస్యలను కలిగిస్తుంది. టమాటాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల గొంతులో చికాకు, తుమ్ములు, తామర, నాలుక, ముఖం, నోటి వాపు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. మీకు ఇప్పటికే ఈ సమస్యలన్నీ ఉంటే, మీ ఆహారంలో టమటాల వినియోగాన్ని తగ్గించడం మేలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. టమాటాల్లో ఆమ్ల స్వభావం ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ యాసిడ్ ఉత్పత్తి అవుతుంది. టమాటాలు అధికంగా తింటే గుండెల్లో మంట, అసిడిటీ, యాసిడ్ రిఫ్లక్స్, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అధిక అసిడిటీ సమస్య ఉన్నవారు టమాటాలు మితంగా తీసుకోవడం మంచిదంటు



న్నారు నిపుణులు. అలాగే టమాటాల్లో కాల్షియం ఆక్సలేట్ పుష్కలంగా ఉంటుంది. ఆహారంలో టమాటాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీ స్టోన్ సమస్యలు తలెత్తుతాయి. ఇప్పటికే కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు టమాటాలకు దూరంగా ఉండాలని ఆయుర్వేదం నిపుణులు సూచిస్తున్నారు. ఒక్కోసారి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది. ఇంకా ఈ టమాటాల్లో సోలనిన్ అనే ఆల్కలాయిడ్ ఉంటుంది. ఇది మీ కీళ్లలో వాపు, నొప్పిని కలిగిస్తుంది. టమాటాలు మన కణాలలో కాల్షియం ఉత్పత్తి చేయడానికి పనిచేస్తుంది. అయితే ఎక్కువగా తీసుకుంటే ఇది వాపుకు దారి తీస్తుంది. నిలబడటం, కూర్చోవడం, ఒక్కోసారి నడవడం కూడా చాలా కష్టంగా మారుతుంది.

## సీతాఫలం తింటే కలిగే ప్రయోజనాలు ఇవే..!

ప్రస్తుత సమాజంలో చాలా మంది ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారు. వారు బరువు తగ్గడానికి మార్గాలను అన్వేషిస్తూనే ఉంటారు. కొంతమంది బరువు పెరగడానికి చాలా ప్రయత్నాలు చేస్తుంటారు. చాలా తింటారు. కానీ శరీర బరువు అలాగే ఉంటుంది. దీనివల్ల చాలాసార్లు వారు ఇబ్బంది పడాల్సి వస్తుంది. మీరు కూడా సన్నగా ఉండటం వల్ల ఇబ్బంది పడుతుంటే మీరు ఈ పండును మీ ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవచ్చు. మీ రోజువారీ ఆహారంలో ఈ పండు తినడం వల్ల మీ శరీరంలో ఫలితాలు ఆటోమేటిక్‌గా కనిపిస్తాయి. అంతే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. బరువును పెంచే పండ్లలో ముఖ్యమైనది సీతాఫలం ఈ పండును సీతాఫలం, షుగర్ యాపిల్, చెరిమోయా అని కూడా పిలుస్తారు. సీతాఫలంలో డజన్ల కొద్దీ పోషకాలు ఉన్నాయి. వీటిలో ఫైబర్, ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ సి, మెగ్నీషియం, పొటాషియం ఉన్నాయి. సీతాఫలం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. ఈ పండు మిమ్మల్ని ఎలా ఆరోగ్యంగా ఉంచుతుందో కూడా తెలుసుకుందాం..! మీరు మీ తక్కువ బరువు గురించి ఆందోళన చెందుతుంటే మీ ఆహారంలో సీతాఫలాన్ని చేర్చుకోండి. మీరు ఉదయం అల్పాహారంగా సీతాఫలం షేక్ లేదా స్మూడీని తయారు చేసుకోవచ్చు. ఈ పండును పెరుగులో కలిపి కూడా తినవచ్చు. మీరు వ్యాయామం తర్వాత కూడా తినవచ్చు. ఇది బరువును పెంచుతుంది. ఇందులో క్యాలరీలు పుష్కలంగా లభిస్తాయి. మీరు మలబద్ధకం వంటి సమస్యలతో పోరాడుతుంటే పొట్టను సరిగ్గా శుభ్రం చేయకపోతే సీతాఫలాన్ని ఆహారంలో చేర్చుకోండి. దీన్ని తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఈ పండు మలబద్ధకాన్ని పోగొడుతుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్ గ్యాస్, ఎసిడిటీ సమస్యను కూడా దూరం చేస్తుంది. సీతాఫలంలో



విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. శరీరంలో ఈ విటమిన్ లోపం వల్ల అనేక సమస్యలు వస్తాయి. సీతాఫలం తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ పండు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనివల్ల మనిషికి రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. సీతాఫలంలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. కిడ్నీని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు దాని పనితీరు సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. ఈ పండును ఉదయం లేదా సాయంత్రం సలాడ్‌గా కూడా తినవచ్చు. సీతాఫలంలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను పెంచుతుంది. నేరుగా ఉంచుతుంది. ఇది డయేరియా వంటి సమస్యలను దూరం చేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలకు కూడా ఇది ఔషధంగా పనిచేస్తుంది. సీతాఫలంలో పొటాషియం, కాల్షియం, ఐరన్ పుష్కలంగా లభిస్తాయి. ఇది ఎముకలు, కండరాల నుండి నొప్పి ఫిర్యాదులను తగ్గిస్తుంది. ఇది ఎముకలను లోపలి నుండి బలపరుస్తుంది.

### రాత్రి పడుకునే ముందు

## సోంపు తీసుకుంటే చాలా మంచిది..

మధుమేహ వ్యాధిగ్రస్తులకు చక్కెరను నియంత్రించడం నిజంగా కష్టమైన పని. ఒక్కోసారి ఉపవాసం వల్ల షుగర్ లెవెల్ పెరుగుతుంది. ఇది కాకుండా మధుమేహంలో మలబద్ధకం కూడా ఒక సమస్య. ఇలాంటి పరిస్థితిలో మీరు చక్కెరను నియంత్రించడానికి ఫెన్నెల్ సహాయం తీసుకోవచ్చు. రాత్రి పడుకునే ముందు ఫెన్నెల్ నమలడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి మీ జీర్ణక్రియ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు మధుమేహం లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది కాకుండా ఈ పని చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. డయాబెటిక్ పేషెంట్లు పడుకునే ముందు సోంపు



నమలడం వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. సోంపులో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇది చక్కెర జీవక్రియలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇందులోని ఫైటోకెమికల్స్ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడే ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడతాయి. కాబట్టి ఇది చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్‌లో సోంపు నమలడం వల్ల మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. నిజానికి మలబద్ధకం మధుమేహంలో చక్కెరను పెంచుతుంది. ఫెన్నెల్ కడుపు జీవక్రియ రేటును పెంచుతుంది ప్రేగు కదలికను వేగవంతం చేస్తుంది. ఇది మలానికి పెద్దమొత్తంలో జోడించడానికి పని చేస్తుంది. ఇది మలాన్ని సులభతరం చేస్తుంది. మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. కొన్ని సోంపు గింజలు మీ కళ్ళకు అద్భుతాలు చేస్తాయి. ఇందులో కళ్లకు అవసరమైన విటమిన్ ఎ ఉంటుంది. ఫెన్నెల్ సీడ్ సారం గ్లాకోమా నుండి కూడా రక్షిస్తుంది. డయాబెటిస్‌లో సోంపును నమలడం వల్ల రెటినోపతి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఈ కారణాలన్నింటికీ మధుమేహ వ్యాధిగ్రస్తులు సోంపు తీసుకోవాల్సి ఉందని తెలుస్తోంది.

### మేకపాలు తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాల గురించి మీకు తెలుసా?

మాములుగా మనం ఆవు పాలు లేదా గేదె పాలు ఎక్కువగా తాగుతూ ఉంటాము. కానీ ఇదివరకటి రోజుల్లో అనగా మన అమ్మమ్మ తాతయ్యల కాలంలో మేక పాలు కూడా తాగేవారు. అప్పట్లో మేకలు బాగా ఉండటం వల్ల గేదెపాలు ఆవుపాల కంటే ఎక్కువగా మేకపాలు తాగేవారు. ఇప్పుడు కూడా ఎక్కడో మారుమూల పల్లెటూర్లలో మాత్రమే ఈ మేకపాలను తాగుతున్నారు. ఇటీవల కాలంలో మేకపాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకున్న తర్వాత వాటిని తాగడానికి చాలామంది ఆసక్తిని చూపిస్తూ ఉండడంతో మేకపాలకు మళ్ళీ ఆదరణ విపరీతంగా పెరుగుతోంది. మేక పాలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. మరి మేక పాల వల్ల కలిగే ఆ ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

## ఈ ఆకుతో ధూపం వేస్తే రోగాలన్నీ పరార్..!!



మన హిందూ సంప్రదాయంలో దేవుని పూజించి ధూపం, దీపం చేయడం మన చాలా పవిత్రంగా భావిస్తాము. దీనితో మనకు మంచి కలిగి కుటుంబం ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందుతుందని గట్టిగా నమ్ముతాం కదా. అదే విధంగా ప్రకృతిలో లభించే కొన్ని ఆకులతో దూపం వేయడం వల్ల, ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ కలగడమే కాకుండా వాటిలో ఉన్న సుగుణాల వల్ల, ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ ఒక్క ఆకుతో సాయంత్రం పూట దూపం వేయడం వల్ల, ఇంట్లో ఎటువంటి బ్యాక్టీరియా వైరస్ లు ఉన్న కూడా పారిపోతాయంట. మరి ఆకు ఏంటో మనము తెలుసుకుందాం పదండి.. ఈ ఆకు ప్రతి పెరట్లోనూ ఈజీగా పెంచుకోవచ్చు కూడా. అందులోనూ ఇది శివునికి ఎంతో ప్రీతికరమైన ఆకు, అదే ఉత్తరేణి ఆకు. ఈ ఉత్తరేణి ఆకుతో వినాయకుని పూజించడం వల్ల కూడా వినాయకుని కృప మన మీద కలిగి సర్వ విఘ్నాలు తొలగిపోతాయి. ధూపం వేయడానికి ముందుగా ఈ ఆకులను తీసుకొని బాగా శుభ్రం చేసి నీడ పాటున ఎండబెట్టుకోవాలి. ఉత్తరేణి ఆకులు ఇలా ఎండిన ఉత్తరేణి ఆకులను పొడిగా చేసి ఒక సీసాలో భద్రపరుచుకోవాలి. ఇందులో ఒక స్పూన్ ఉత్తరేణి ఆకు పొడి, ఒక చిటికెడు సాంబ్రాణి, అర స్పూన్ నెయ్యి వేసి బాగా కలపాలి. దీనిని నిప్పులపై వేస్తూ ఇల్లంతా ధూపం పట్టాలి. ఇలా రోజు సాయంత్రం పూట ఇల్లంతా ధూపం వేయడం వల్ల, ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ కలగడమే కాకుండా, ఇంట్లో ఉన్న దోమలు కూడా పారిపోతాయి. మరియు గాలిలో ప్రాణాంతకమైన వైరస్లు, ఫంగస్ లు, బ్యాక్టీరియాలు ఎక్కువగా ఉంటాయి కనుక. వీటి వల్ల ఎన్నో ప్రాణంతకమైన జబ్బులు చుట్టూ ముడతాయి. వాటిని నిర్మూలించడానికి కూడా ఈ ధూపం చాలా బాగా పనిచేస్తుంది. అంతేకాక ఈ ధూపం నుంచి వచ్చే పొగను పీల్చడం వల్ల, ఊపిరితిత్తులు దృఢంగా తయారై, జలుబు దగ్గు వంటివి కూడా దరిచేరకుండా కాపాడుతుంది. కావున మీరు కూడా ఈసారి ఇంట్లో ధూపం వేసేటప్పుడు, ఉత్తరేణి ఆకుతో ధూపం వేయడం మాత్రం అస్సలు మర్చిపోకండి. ఈ ధూపంతో అదృష్టానికి అదృష్టం ఆరోగ్యానికి ఆరోగ్యం కలుగుతుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**